# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**కీలక ప్రాజెక్ట్‌లు రెండేళ్లలో పూర్తి లక్ష్యం**

- త్వరలో సీఎం చంద్రబాబు ఉత్తరాంధ్ర జిల్లాల పర్యటన
- కూటమి వచ్చాక ఉత్తరాంధ్ర ప్రాజెక్టులపై ప్రత్యేక శ్రద్ధ
- మంత్రి నిమ్మల రామానాయుడు

5

# వన్ విజన్.. వన్ డైరెక్షన్



*"వన్ విజన్ -వన్ డైరెక్షన్... ఇదే ప్రభుత్వ విధానం. దీనికి అనుగుణంగా ప్రభుత్వ యంత్రాంగం పనిచేయాలి. స్వర్ణాంధ్ర-2047 విజన్ దిశగా ప్రభుత్వ యంత్రాంగం ఫలితాలు సాధించాలంటే.. గ్రామ, వార్డు సచివాలయాలు విజన్ యూనిట్లుగా పరిగణించాలి. దీర్ఘ, మధ్య, స్వల్పకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకుని పౌరులకు సుపరిపాలన అందించండి. అందుకు -నెలవారీ, త్రైమాసికాలవారీ లక్ష్యాలు పెట్టుకుని ఫలితాలను సాధించండి. నిర్దుష్ట ప్రమాణాలకు అనుగుణంగానే ప్రభుత్వం పౌరసేవలు అందించాల్సి ఉంది. ప్రతీ నియోజకవర్గానికీ సీనియర్ అధికారి నేతృత్వంలో టాస్క్‌ఫోర్సు ఏర్పాటు చేసి విజన్ ప్లాన్ అమలు చేస్తాం. ఆర్టీజీఎస్ ద్వారా సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి ఆయా శాఖలకు అప్పగిస్తున్నాం. విధి విధానాలకు అనుగుణంగా వేగవంతమైన నిర్ణయాలు తీసుకుని.. ప్రజలకు మెరుగైన సేవలందించడమే అధికారులు, ప్రజా ప్రతినిధుల ప్రాధామ్యం కావాలి."*

- ఇదే ప్రభుత్వ విధానమన్న ముఖ్యమంత్రి
- సమాచార క్రోడీకరణతో మెరుగైన పాలన
- ప్రభుత్వం అందించే పౌర సేవలకు రేటింగ్
- ఆన్‌లైన్ సేవలతో ఆఫీసుల చుట్టూ తిరిగే బాధలు తప్పిద్దాం
- కలిసి పని చేద్దాం... కలిసి విజయం సాధిద్దాం
- టెక్నాలజీ వినియోగంతో ఖర్చులూ తగ్గించొచ్చు
- ఫైళ్ల క్లియరెన్సులో జాప్యం చేయొద్దు
- డేటా ఆధారిత పాలనపై సదస్సులో సీఎం చంద్రబాబు

2

## పాడి రైతుకు భరోసా జానకి రామయ్య

**- సీఎం చంద్రబాబు**

అమరావతి (చైతన్య రథం): పాడి రైతుకు ఆర్థిక భరోసానిచ్చిన మహనీయుడు మండవ జానకి రామయ్య అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. జానకి రామయ్య మృతిపట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ.. ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు పోస్టు పెట్టారు. "విజయ డెయిరీ ఛైర్మన్‌గా 27 ఏళ్లు సేవలు అందించిన మండవ జానకి రామయ్య మృతి తీరని లోటు. ఆయన మృతిపట్ల ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను. పాడి రైతులకు ఆర్థిక భరోసా కల్పించిన మహనీయుడు జానకి రామయ్య. ఆయన ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలని ప్రార్థిస్తూ.. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను" అని ట్వీట్‌లో పేర్కొన్నారు.



**మంత్రి లోకేష్‌కు అడుగడుగునా ఘన స్వాగతం** 4

## శెభాష్.. ఆటపాటలతో లెక్కల పాఠాలు

**- ఉపాధ్యాయుడికి మంత్రి లోకేష్ అభినందనలు**



## పత్తి రైతులను ఆదుకోండి

**- కేంద్రానికి మంత్రి అచ్చెన్నాయుడు వినతి** 7

## నాడు, నేడు, ఎప్పుడూ
# కార్యకర్తలకు అండగా టీడీపీ

- పసుపు జెండా అందరికీ ఒక ఎమోషన్
- మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటన
- దగదర్తిలో మాలేపాటి సుబ్బానాయుడు, భానుచందర్ చిత్రపటాలకు మంత్రి నివాళులు
- కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పిన మంత్రి
- సుబ్బానాయుడు కుటుంబానికి అండగా నిలిచి రాజకీయంగా పైకి తీసుకువస్తామని హామీ

3





## డ్రగ్స్ దందా నిందితుడికి జగన్‌రెడ్డి వత్తాసు

- అడ్డంగా దొరికిన కొండారెడ్డి నేతృత్వంలో శిక్షణ కార్యక్రమాలా?
- విద్యార్థి సంఘ నేత ముసుగులో మాఫియా
- ఆయనను వైసీపీ నుండి ఎందుకు సస్పెండ్ చేయలేదు
- హోంమంత్రి వంగలపూడి అనిత

5

మంత్రి లోకేష్ నేతృత్వంలో..
## ఏపీలో కొత్త శిఖరాలకు విద్యారంగం

- కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఉద్ఘాటన
- సైన్స్ ఎక్స్‌పోజర్ టూర్‌లో ఢిల్లీకి 52 మంది విద్యార్థులు
- తన నివాసంలో కేంద్రమంత్రి ఆతిథ్యం

7

## ఉల్లి రైతులూ.. ఆందోళన వద్దు

- ధైర్యంగా ఉండాలి, మీకు అండగా ప్రభుత్వం
- రైతులు నష్టపోకూడదని సీఎం చంద్రబాబు చారిత్రక నిర్ణయాలు
- మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటా రూ.1200కు కొనుగోలు
- అదీ సరిపోదనే ఉద్దేశంతో హెక్టార్‌కి రూ.50 వేల సాయం
- వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు భరోసా

4

# వన్ విజన్.. వన్ డైరెక్షన్




- ఇదే ప్రభుత్వ విధానమన్న ముఖ్యమంత్రి
- సమాచార క్రోడీకరణతో మెరుగైన పాలన
- ప్రభుత్వం అందించే పౌర సేవలకు రేటింగ్
- ఆన్‌లైన్ సేవలతో ఆఫీసుల చుట్టూ తిరిగే బాధలు తప్పిద్దాం
- కలిసి పని చేద్దాం... కలిసి విజయం సాధిద్దాం
- టెక్నాలజీ వినియోగంతో ఖర్చులూ తగ్గించొచ్చు
- ఫైళ్ల క్లియరెన్సులో జాప్యం చేయొద్దు
- డేటా ఆధారిత పాలనపై సదస్సులో సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): వన్ విజన్ -వన్ డైరెక్షన్... ఇదే ప్రభుత్వ విధానమని.. దీనికి అనుగుణంగా ప్రభుత్వ యంత్రాంగం పని చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు. స్వర్ణాంధ్ర-2047 విజన్ దిశగా ప్రభుత్వ యంత్రాంగం పనిచేయాలని సీఎం స్పష్టం చేశారు. ఈమేరకు గ్రామ, వార్డు సచివాలయాలు విజన్ యూనిట్లుగా పని చేయాలని సూచించారు. గురువారం రాష్ట్ర సచివాలయంలోని ఐదో బ్లాకులో డేటా ఆధారిత పాలనపై ముఖ్యమంత్రి నేతృత్వంలో నిర్వహించిన సదస్సుకు మంత్రులు, కార్యదర్శులు, హెచ్ఓడీలు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు హాజరయ్యారు. డేటా ఆధారంగా పాలన ఏవిధంగా చేపట్టాలి? సత్వర నిర్ణయాలు ఏవిధంగా తీసుకోవచ్చు? డేటా ఆధారిత గవర్నెన్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు ఏవిధంగా అందించవచ్చనే అంశాలపై సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. సదస్సులో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. "దీర్ఘ, మధ్య, స్వల్పకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకుని పౌరులకు సుపరిపాలన అందించాలి. అదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. దానికి అనుగుణంగానే విజన్ ప్రణాళికలను రూపొందించాం. 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని కోరుతున్నాను. నెలవారీ, త్రైమాసికాలవారీగా లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని ఫలితాలను సాధించాలి. నిర్ధుష్ట ప్రమాణాలకు అనుగుణంగానే ప్రభుత్వం పౌరసేవలు అందించాల్సి ఉంది. ప్రతీ నియోజకవర్గానికీ సీనియర్ అధికారి నేతృత్వంలో టాస్క్‌ఫోర్సు ఏర్పాటు చేసి విజన్ ప్లాన్ అమలు చేస్తాం. ఆర్టీజీఎస్ ద్వారా సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి ఆయా శాఖలకు అప్పగిస్తున్నాం. దానికి అనుగుణంగానే నిర్ణయాలు వేగంగా తీసుకోవాల్సి ఉంటుంది. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే అధికారులు, ప్రజా ప్రతినిధులకు ప్రాధాన్యత కావాలి. గ్రామ సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా మార్చుకుని సమర్ధవంతంగా ఆ విభాగాన్ని వినియోగించుకోవాలి. ఇటీవల వచ్చిన తుఫాన్ సమయంలో టెక్నాలజీ వినియోగించుకుని అంతా కలిసి కట్టుగా పని చేశాం. రాష్ట్రస్థాయినుంచి క్షేత్రస్థాయి వరకూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసి ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించగలిగాం. డేటా ఆధారిత పాలన అనేది ఇప్పుడు అత్యంత కీలకమైన అంశంగా మారింది. గత ప్రభుత్వం చేసిన విధ్వంసాన్ని చక్కదిద్దుతూ.. ఉన్న సమస్యల్ని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నాం" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## సమాచార సేకరణ- క్రోడీకరణతో మెరుగైన సేవలు

"ప్రస్తుతం రియల్‌టైమ్ గవర్నెన్స్ కాలం నడుస్తోంది. సిటిజెన్ డేటా అంతా క్రోడీకరించాం. అంగన్‌వాడీల స్థాయినుంచే విద్యార్థుల డేటా అనుసంధానం కావాలి. అవేర్ ద్వారా విస్తృతమైన డేటాను సమన్వయం చేసుకుని వేగంగా నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరముంది. ఈమేరకు డేటా లేక్ వ్యవస్థను ఏర్పాటు చేశాం. దీనిద్వారా అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన సమాచారం ఒక్కచోటే క్రోడీకరించి త్వరితగతిన నిర్ణయాలు తీసుకునే వెసులుబాటు కల్పిస్తున్నాం. ఈ డేటా ద్వారా రియల్ టైమ్‌లోనే విశ్లేషించి... తక్షణ నిర్ణయాలు తీసుకునేందుకు ఆస్కారముంది. ముందుగా అంచనాలు వేయడం... దానికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవడం... తద్వారా ప్రజలకు మెరుగైన సేవలందించండమనేది టెక్నాలజీ ద్వారా సాధ్యమవుతోంది. ప్రజల సంక్షేమం కోసం, పాలన కోసం భారీస్థాయిలో బడ్జెట్ వ్యయం చేస్తున్నాం. నిధుల వ్యయం సమర్ధంగా జరగాలి. ప్రస్తుతం ఈ-ఫైల్స్ కూడా అందరికీ అందుబాటులో ఉన్నాయి. అయితే ఎంతవేగంగా నిర్ణయం తీసుకుంటున్నారన్నదే ప్రస్తుతం ఉత్పన్నమవుతున్న ప్రశ్న. గతంలో ఒక్క చదువుకే కులం, స్థానికత, ఆదాయం ఇలా వేర్వేరు ధృవపత్రాలు 10 రోజులు ఆఫీసులచుట్టూ తిరిగి తీసుకోవాల్సి వచ్చేది. ఈ పరిస్థితి అంతా మారిపోవాలి. కేంద్రం తీసుకొచ్చిన డిజి లాకర్‌ను సమర్ధంగా వినియోగించాలి. అందరూ అన్ని శాఖలలోని సమాచారాన్ని తెలుసుకుని దానిని గుర్తించి పనిచేయాలి. ప్రభుత్వ సేవలన్నీ ఆన్‌లైన్‌లో అందిస్తున్నప్పుడు మళ్లీ ప్రజల్ని కార్యాలయాలకు రప్పించటం ఎందుకన్నది ఆలోచించాలి. దేవాదాయశాఖ అందిస్తున్న సేవల విషయంలో భక్తులంతా క్షేత్రస్థాయికి వస్తారు. రెవెన్యూ సహా ఇతర శాఖల సేవలు వీలైనన్ని ఆన్ లైన్ లేదా, వాట్సప్ గవర్నెనెన్సు ద్వారానే అందాలి. ఆఫీసుల చుట్టూ ప్రజలు తిరిగే పరిస్థితి ఉండకూడదు. అన్ని జిల్లాల్లో ఆర్టీజీఎస్ కేంద్రాలు ఏర్పాటు అవుతాయి. ఏఐ సాయంతో పాత సమాచారాన్ని, ప్రస్తుతం ఉత్పన్నమయ్యే సమాచారాన్ని ఇంటిగ్రేట్ చేసుకోవాలి. ప్రజలకు అందే ప్రతీ సేవలోనూ ప్రమాణాల్ని నెలకొల్పాల్సి ఉంది. అలాగే ప్రజలనుంచి అందే ఫిర్యాదుల విషయంలోనూ అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని కోరుతున్నా. ఫిర్యాదుల పరిష్కారంలో అధికారులు సరిగ్గా వ్యవహరించాలి. ఆర్థికేతర, చట్టపరమైన ఫిర్యాదుల విషయంలో ఆలస్యం చేయొద్దు. అలాగే జరుగుతున్న పరిణామాలు ఆధారంగా ఎప్పటికప్పుడు అలెర్ట్ అవ్వాలి... జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రమాదాలు జరిగినప్పుడు... కారణాలను విశ్లేషించి భవిష్యత్తులో అలాంటివి జరగ్గకుండా చూసుకోవాలి. ఇటీవల జరిగిన బస్సు ప్రమాదాలవల్ల చాలా ప్రాణాలు పోయాయి. కాశీబుగ్గలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొక్కిసలాట చోటు చేసుకుంది. ఒక సంఘటన తర్వాత ఆయా తప్పులు దిద్దుకోవాల్సి ఉంది. ఆమేరకు ప్రామాణికాలు రూపొందించుకుని అటువంటి తప్పిదాలు పునరావృతం కాకుండా చూసుకోవాలి. ఇన్సిడెంట్ మేనేజ్‌మెంట్ సిస్టం ద్వారా ఘటనలు జరక్కుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సి ఉంది" అని సీఎం చంద్రబాబు సూచించారు.

## పారదర్శకత పాటించాలి... ప్రజలకు వాస్తవాలు చెప్పాలి

"గత పాలకులవల్ల 22ఏలాంటి వివాదాలు పెద్దఎత్తున తలెత్తాయి. రికార్డులు కూడా తారుమారు చేశారు. వాటిని పరిష్కరించే విషయంలో యంత్రాంగం అత్యంత బాధ్యతగా వ్యవహరించాలి. అలాగే ఎక్సైజ్ శాఖలోనూ గత ప్రభుత్వంలో తీవ్రమైన అవకతవకలు జరిగాయి. వాటన్నిటినీ సరిచేస్తుంటే మళ్లీ మనపై ఆరోపణలు గుప్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు. ఇలాంటి అపోహలపై ప్రజలకు అవగాహన కల్పించి వాస్తవాలు వివరించాలి. పారదర్శకత పాటించటంతో పాటు దానిని ప్రజలకు కూడా సరిగ్గా చెప్పుకోవాలి. పోలీసు విభాగానికి సంబంధించిన వివరాలు కూడా డేటా లేక్‌కు అనుసంధానం కావాలి. టెక్నాలజీ వినియోగంతో వ్యవస్థలను స్ట్రీమ్‌లైన్ చేసే ప్రయత్నం చేస్తున్నాం. గాడితప్పిన వ్యవస్థలను దారిలో పెట్టేందుకు ఈ-టెక్నాలజీని వినియోగించక తప్పదు. ప్రస్తుతం ప్రభుత్వం ఆ దిశగా అడుగులేస్తోంది. గత పాలనలో దెబ్బతిన్న వ్యవస్థలను పునరుద్ధరించి అగ్రస్థానానికి తీసుకెళ్తాం. ఏపీ ఉపయోగించుకున్నంతగా టెక్నాలజీని ఏ రాష్ట్రమూ వినియోగించుకోవటం లేదు. సింగిల్ టీమ్, సింగిల్ అప్రోచ్, సింగిల్ థీమ్‌తో అంతా పనిచేద్దాం. రాష్ట్రాభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీ లేదు. అధికార యంత్రాంగమంతా బాధ్యతతో పనిచేయాల్సిందే. ఎక్కడా నిర్లక్ష్యానికి, అలసత్వానికి తావు లేదు. గత పాలకులు అన్ని శాఖల పనితీరునూ దెబ్బతీశారు. వాటిని పునరుద్ధరించే విషయంలో వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నాం. ఈ సమయంలో అంతా టీమ్‌గా కలిసి పనిచేయాలి. అలాగే రాష్ట్రానికి పరిశ్రమలు రప్పించే చర్యలూ తీసుకుంటున్నాం. ప్రభుత్వ యంత్రాంగం అందించే నాణ్యమైన సేవలతోనే రాష్ట్ర స్థూల ఉత్పత్తి, తలసరి ఆదాయం గణనీయంగా పెరిగే అవకాశం ఉంటుంది. 15 శాతం వృద్ధిరేటు దిశగా మనం అడుగులు వేస్తున్నాం. రాష్ట్రంలో బాధ్యతతో కూడిన ప్రభుత్వముంది కాబట్టే గూగుల్ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోంది. ప్రభుత్వ శాఖలు 100శాతం ఆన్‌లైన్ సర్వీసులను ప్రజలకు అందించాలి. పెన్షన్ పంపిణీ, ఆర్టీసీ, రేషన్‌వంటి సేవల్లో మంచి పనితీరు కనపడుతోంది. కొన్ని శాఖలు తమ పనితీరును మార్చుకోవాల్సి ఉంది. మున్సిపల్, ఎలక్ట్రిసిటీ, ఇసుక సరఫరా సేవలు మరింత మెరుగుపడాలి. రిజిస్ట్రేషన్ విభాగంలో సేవల సంతృప్తిస్థాయి 62-70 శాతానికి చేరింది. రెవెన్యూలాంటి ప్రభుత్వ శాఖలు చేపట్టిన వివిధ కార్యక్రమాలు గడువుమేరకు పూర్తి కావాలి. ఆన్‌లైన్, వాట్సాప్ సేవలు, పీపుల్స్ టచ్ అనే అంశాలను దృష్టిలో పెట్టుకుని పనిచేయాలి. ప్రజా ప్రతినిధులుగా, అధికారులుగా ప్రజలకు మెరుగైన సేవలు అందించటమే మన లక్ష్యం. ఫైళ్ల క్లియరెన్సు విషయంలో ఇంకా కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఫైళ్ల క్లియరెన్సు కోసం రోజుల సమయాన్ని తీసుకోవటం సరికాదు. కొందరు మంత్రుల పనితీరు బాగా మెరుగుపర్చుకోవాలి. ఫైళ్లు క్లియర్ చేయటంలో ఆలస్యం జరగకూడదు. ప్రభుత్వ శాఖలు అందించే సేవలకు రేటింగ్ ఇవ్వాలనే ఆలోచనలో ఉన్నాం"అని చంద్రబాబు స్పష్టం చేశారు.

## టెక్నాలజీ వినియోగంతో ఖర్చులూ తగ్గించొచ్చు

"నీటి వనరుల విషయంలోనూ రియల్ టైమ్‌లోనే నిర్ణయాలు తీసుకోగలుగుతున్నాం. రీఛార్జి చేయటంతోపాటు భూగర్భ జలాలను పెంచుకుంటే కరవనే పరిస్థితే ఉండదు. ఉచిత విద్యుత్ నిమిత్తం రైతులకు రూ.9 వేల కోట్ల సబ్సిడీ ఇస్తున్నాం. భూగర్భజలాలు పెరిగితే విద్యుత్ వినియోగం తగ్గి రూ.4500 కోట్ల వ్యయం తగ్గించుకోవచ్చు. అలాగే వైద్యారోగ్య శాఖలోనూ వనరుల సమర్ధ నిర్వహణ ద్వారా ప్రిడిక్టివ్ అనాలసిస్ ద్వారా వ్యయాన్ని గణనీయంగా తగ్గించుకునే అవకాశముంది. అప్పుడు డేటానే మనకు అద్భుతమైన సంపదగా మారుతుంది. భూసంబంధిత వ్యవహారాల్లో లిటిగేషన్లు పెరుగుతున్నాయి. ఉన్నతాధికారులు సైతం కోర్టుకు వెళ్లే పరిస్థితులు వస్తున్నాయి. ఏఐ వాడితే జీవోల ద్వారా లిటిగేషన్లు రాకుండా నివారించవచ్చు. బాధ్యతగా పనిచేస్తూ ముందుకెళ్దాం. సీనియర్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించండి. అధ్యయనం చేసి నిర్ణయాలు తీసుకోవాలి. మొంథా తుపానులో పనిచేసిన విధంగానే పరిపాలనలోనూ పనిచేయాలి. మొంథా తుఫాన్ సందర్భంగా కన్పించిన టీం స్పిరిట్ అన్నిచోట్లా కన్పించాలి. ఇదో మోడల్‌గా తీసుకుని కలసి పనిచేద్దాం. టెక్నాలజీ అందుబాటులోకి వచ్చాక కూడా పనితీరు మెరుగుపర్చుకోకపోతే అది నిర్లక్ష్యమే. రాష్ట్రాభివృద్ధి, విజన్ లక్ష్యాల సాధనలో అన్ని శాఖలూ సమన్వయంగా పనిచేయాలి. రాష్ట్ర స్థూల ఉత్పత్తిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ముందుకు సాగాలి. సామాజిక, శాంతిభద్రతల ఇండికేటర్లు కూడా విశ్లేషించి తగిన నిర్ణయాలు తీసుకోవాలి. డేటా ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటే మంచి ఫలితాలు సాధించే అవకాశం ఉంది. ప్రజలకు అందే సేవల విషయంలో కాంట్రాక్టర్లకు సర్వీస్ స్టాండర్డ్స్ ఫిక్స్ చేయాల్సిందే. ప్రజలకు అవసరమైన నిర్ణయాలు తీసుకోకుండా మౌన ప్రేక్షకుడిలా మిగిలిపోతే సమాజానికి అన్యాయం చేస్తున్నట్టే"నని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా అధికారులు టెక్నాలజీని తమ తమ శాఖల్లో ఏవిధంగా ఉపయోగిస్తున్నామనే విషయాన్ని సమావేశంలో ప్రస్తావించారు. టెక్నాలజీని వినియోగించుకుని... విశ్లేషణలు చేసుకోవడం ద్వారా జీఎస్టీ వసూళ్లు గణనీయంగా పెరిగాయని అధికారులు వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో ఎగవేతలు లేకుండా పర్యవేక్షణ చేస్తున్నామని వెల్లడించారు. ఇక ఈ-వేబిల్స్ ద్వారా ఎక్కడా ఎగవేతలు లేకుండా చూస్తున్నామని... రెవెన్యూ లాస్ లేకుండా సీసీ కెమెరాలు వినియోగిస్తున్నామని చెప్పారు. గడచిన 25 రోజులుగా సురక్షా యాప్ స్కాన్ చేస్తూ మద్యం విక్రయాలు జరుగుతున్నాయని ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు వివరించారు. ఇప్పటి వరకూ ఒక్క నకిలీ బాటిల్ కూడా లభ్యం కాలేదని చెప్పారు. మద్యం కొనుగోలు చేసే సమయంలో యాప్ ద్వారా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసుకోవాలనే అంశాన్ని మరింతగా ప్రచారం చేస్తామని అధికారులు సీఎంకు వివరించారు. మైనింగ్ ఆదాయం మరింతగా వృద్ధి చేసుకునే విషయంలో టెక్నాలజీని అనుసంధానిస్తున్నట్టు అధికారులు వెల్లడించారు.

# నాడు, నేడూ, ఎప్పుడూ
# కార్యకర్తలకు అండగా టీడీపీ

- పసుపు జెండా అందరికీ ఒక ఎమోషన్
- మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటన
- దగదర్తిలో మాలేపాటి సుబ్బానాయుడు, భానుచందర్ చిత్రపటాలకు మంత్రి నివాళులు
- కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పిన మంత్రి
- సుబ్బానాయుడు కుటుంబానికి అండగా నిలిచి రాజకీయంగా పైకి తీసుకువస్తామని హామీ



దగదర్తి (చైతన్యరథం): నాడు, నేడూ, ఎప్పుడూ కార్యకర్తలకు అండగా నిలిచేది తెలుగుదేశం పార్టీనే అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం దగదర్తిలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, రాష్ట్ర ఆగ్రోస్ కార్పొరేషన్ ఛైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు, ఆయన సోదరుని కుమారుడు భానుచందర్ చిత్రపటాలకు పూలదండ వేసి గురువారం మంత్రి నారా లోకేష్ నివాళులు అర్పించారు. సుబ్బానాయుడు నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. దేశంలో అనేక ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి.. కానీ కేవలం ఒక్క తెలుగుదేశం పార్టీకే బలమైన కార్యకర్తలు ఉన్నారన్నారు. ఆ పసుపు జెండా చూస్తేనే తెలుగుదేశం కార్యకర్తలకు ఒక ఎమోషన్. మొన్నటి మహానాడులో కూడా కార్యకర్తే మా అధినేత అని ప్రకటించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ. నాడు, నేడూ, ఎప్పుడూ కార్యకర్తలకు అండగా నిలబడేది తెలుగుదేశం పార్టీ. 2014లో కార్యకర్తల కోసం ప్రత్యేకంగా సంక్షేమ నిధి ఏర్పాటు చేశాం. ఇప్పటికే కార్యకర్తల సంక్షేమం కోసం రూ.135 కోట్లు ఖర్చుచేశాం. అంతేకాకుండా గతంలో ఫ్యాక్షన్ దాడుల్లో చనిపోయిన కార్యకర్తల పిల్లల కోసం హైదరాబాద్‌లో ఓ మోడల్ స్కూల్ ఏర్పాటుచేసి కార్పొరేట్ విద్య అందిస్తున్నాం. అందులో చదువుకున్న వారు ప్రయోజకులుగా మారారు. నా యువగళం పాదయాత్రలో కూడా కళ్లారా చూశా. ఆనాడు ప్రభాకర్ అన్నను వారి పిల్లల ముందే నరికి చంపితే.. ఆయన పిల్లలను పార్టీ చదివించింది. వారు నేడు డెలాయిట్, యాక్సెంచర్ వంటి ప్రఖ్యాత కంపెనీల్లో కంపెనీల్లో పనిచేసే స్థాయికి ఎదిగారని మంత్రి లోకేష్ అన్నారు.

## క్రమశిక్షణ, పట్టుదలకు మారుపేరు సుబ్బానాయుడు

సుబ్బానాయుడు అన్న ఈ రోజు మన మధ్య లేరు. మనం ఆయన్ను కోల్పోయాం. క్రమశిక్షణ, పట్టుదలకు మారుపేరు సుబ్బానాయుడు. నేను ప్రత్యక్ష రాజకీయాల్లోకి 2013లో వచ్చాను. సుబ్బానాయుడు.. నాకు చాలా దగ్గరగా ఉండేవారు. ఆయనతో నాకు ప్రత్యేక అనుబంధం ఉంది. ఎప్పుడూ నవ్వుతూ మాట్లాడుకునే వాళ్లం. ఇటీవల కేబినెట్ మీటింగ్‌లో ఉన్నప్పుడు సుబ్బానాయుడు అన్నకు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిందని, ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారని సమాచారం తెలిసిన వెంటనే వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించాను. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు చెప్పాను. ఆయన్ను కోల్పోవడం చాలా బాధాకరం. అదే సమయంలో భానుని కూడా తెలుగుదేశం పార్టీ కోల్పోవడం చాలా బాధాకరం. రాష్ట్రంలో, నియోజకవర్గంలో బలమైన నాయకుడిని కోల్పోయాం. మండల పార్టీ అధ్యక్షుడిగా, పార్టీ ఉపాధ్యక్షుడిగా, ఆగ్రోస్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా పార్టీకి, ప్రజలకు అనేక సేవలు అందించారు. 2019 నుంచి 2024 వరకు ఆనాటి పాలకులపై పెద్దఎత్తున పోరాటం చేశారు. అందులో నన్ను కూడా భాగస్వామిగా చేశారు. దారి విషయంలో అప్పట్లో టీడీపీ కార్యకర్త కరుణాకర్ కుటుంబాన్ని వైసీపీ నేతలు వేధింపులకు గురిచేసినప్పుడు ఆయన ఆత్మహత్య చేసుకున్నారు. ఆనాడు సుబ్బానాయుడు నాయకత్వంలో మేమందరం ఆ కుటుంబానికి అండగా నిలిచాం. సుబ్బానాయుడు సొంత నిధులు వెచ్చించి భూమి పత్రాలు తాకట్టు పెట్టించుకున్న వారి దగ్గర నుంచి భూమిని విడిపించారు. తర్వాత అధినేత చంద్రబాబునాయుడు కావలి నియోజకవర్గానికి ఎప్పుడు వచ్చినా, ఏ కార్యక్రమం చేసినా పెద్దఎత్తున జయప్రదం చేసేందుకు ఒక ఇంఛార్జ్‌గా ఆయన చాలా కష్టపడ్డారు. నేను యువగళం పాదయాత్రలో నియోజకవర్గానికి వచ్చినప్పుడు నాతో ఐదు రోజులు.. మూడు పూటలా నాతోనే ఉన్నారు. నియోజకవర్గ, జిల్లా సమస్యలపై మేం చర్చించాం. జిల్లాలో ఎక్కడ పాదయాత్ర చేసినా నాతో కలిసి నడిచారు. పది రోజులకు ఒకసారి వచ్చి పాదయాత్ర ఎలా జరుగుతుందని అడిగి తెలుసుకునేవారని మంత్రి లోకేష్ గుర్తు చేసుకున్నారు.

## కుటుంబానికి అండగా నిలిచి రాజకీయంగా పైకి తీసుకువస్తాం

ఇది మాకో పరీక్ష. సుబ్బానాయుడి కుటుంబానికో పరీక్ష. మాకు దేవుడు జయించే శక్తి ఇచ్చాడు. సుబ్బానాయుడు కుటుంబానికి అండగా నిలబడటమే కాదు.. కుటుంబాన్ని రాజకీయంగా పైకి తీసుకువచ్చే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుంది. జాతీయ ప్రధాన కార్యదర్శిగా నా బాధ్యతలు నిర్వర్తిస్తా. కొంతమంది కావాలని దుష్ప్రచారం చేస్తున్నారు. కించపరిచే విధంగా పోస్టులు పెడుతున్నారు. అన్నీ గమనిస్తున్నాం. దీనివెనుక ఎవరున్నా కఠిన చర్యలు తీసుకుంటాం. కుటుంబం కష్టాల్లో ఉన్నప్పుడు అండగా నిలబడాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. ఈ కుటుంబానికి అండగా నిలబడతాం. రాజకీయంగా పైకి తీసుకువచ్చే బాధ్యత వ్యక్తిగతంగా తాను తీసుకుంటానని మంత్రి లోకేష్ చెప్పారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, నెల్లూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, జిల్లా ఇంఛార్జ్ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, కాకర్ల సురేష్, నెలవల విజయశ్రీ, పాశం సునీల్ కుమార్, ఎమ్మెల్సీలు బీద రవిచంద్రయాదవ్, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, ఏపీ మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి ఛైర్మన్ పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు కావలి పర్యటనకు బయలుదేరిన మంత్రి నారా లోకేష్‌కు పార్టీ నాయకులు, కార్యకర్తలు అడుగడుగునా స్వాగతం పలికారు.









# మంత్రి లోకేష్‌కు అడుగడుగునా ఘన స్వాగతం











ఒంగోలు/కావలి (చైతన్యరథం): ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రాష్ట్ర ఆగ్రోస్ కార్పొరేషన్ ఛైర్మన్ దివంగత మాలేపాటి సుబ్బానాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ గురువారం నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం దగదర్తిలోని ఆయన నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో మంత్రి లోకేష్‌కు ఎక్కడికక్కడ టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఒంగోలు వద్ద మంత్రి లోకేష్‌కు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎదురేగి ఆహ్వానం పలికారు. టంగుటూరు టోల్‌గేట్ వద్ద ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఏపీ మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. కందుకూరు నియోజకవర్గం తెట్టు వద్ద ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు, స్థానిక ప్రజలు భారీగా తరలివచ్చి స్వాగతించారు. భారీ గజమాలతో మంత్రి లోకేష్‌కు ఘనంగా స్వాగతం పలికారు. పార్టీ జెండాలు, జై తెలుగుదేశం నినాదాలతో ఆ ప్రాంతం హోరెత్తింది. మంత్రి లోకేష్‌కు పలువురు పుష్పగుచ్ఛాలు అందించారు. కావలి నియోజకవర్గంలో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా ఇంఛార్జ్ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ముసునూరు టోల్ ప్లాజా వద్ద మంత్రి లోకేష్‌కు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలి వచ్చి ఘనస్వాగతం పలికారు. కాగా ఆయా ప్రాంతాల్లో తనకు స్వాగతం చెప్పేందుకు తరలి వచ్చిన ప్రజలు, కార్యకర్తల నుంచి మంత్రి లోకేష్ అర్జీలు స్వీకరించారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి, ఫొటోలు దిగుతూ ముందుకు సాగారు. మంత్రి లోకేష్ వెంట టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఉన్నారు.

## శెభాష్.. ఆటపాటలతో లెక్కల పాఠాలు

**- ఉపాధ్యాయుడికి మంత్రి లోకేష్ అభినందనలు**

అమరావతి (చైతన్యరథం): గణితంపై పిల్లల్లో భయాన్ని పోగొట్టేందుకు ఓ ఉపాధ్యాయుడు చేస్తోన్న కృషిని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ అభినందించారు. చాలా మంది విద్యార్థులకు అన్ని సబ్జెక్టుల్లో మంచి మార్కులే వస్తున్నా గణితమంటే ఏదో తెలియని భయం. అయితే ఏ అంశాన్నయినా సరదాగా ఓ ఆటలా నేర్పిస్తే పిల్లలు సులభంగా గుర్తుంచుకుంటారనే ఉద్దేశంతో ఈ టీచర్ ఆటపాటలతో గణితం నేర్పిస్తున్నారు. ఆయనే నంద్యాలజిల్లా ఆళ్లగడ్డ మండలం, కోటకందుకూరు గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్ టిజిటి మేథ్స్ టీచర్ తూపల్లె వెంకట చంద్ర. ఆయనను ఎక్స్ వేదికగా మంత్రి లోకేష్ అభినందించారు. విద్యార్థులను ఆటపాటల్లో మమేకం చేస్తూ స్నేహపూర్వక విద్యాబోధన ద్వారా లెక్కలు సబ్జెక్ట్ అంటే లెక్క లేకుండా చేసేలా భయం పోగొట్టిన విధానంఅద్భుతం. Good work, keep it up.బోర్డుపైనేకాకుండా గ్రౌండులోనూ గణితం చెబుతున్న మీ ప్రతిభకు హృదయపూర్వక అభినందనలు. విద్యార్థులకు కోలాటం,చెక్కభజన, కర్రసాము నేర్పుతూనే, వివిధ పరీక్షలకు సిద్ధం చేస్తున్న మీ కృషి స్ఫూర్తిమంతమని మంత్రి లోకేష్ ప్రశంసించారు.





## మండవ మృతి బాధాకరం

**- మంత్రి లోకేష్ సంతాపం**



అమరావతి (చైతన్యరథం): విజయ డెయిరీ (కృష్ణా జిల్లా పాల సంఘం) చైర్మన్‌గా 27 సంవత్సరాల పాటు సుదీర్ఘకాలం పనిచేసి, పాడి రైతులకు ఆర్థిక భరోసా కల్పించిన మండవ జానకి రామయ్య మృతి పట్ల విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ సంతాపం తెలియజేశారు. పాడి రైతులు నేటికీ గౌరవించే జానకి రామయ్య సేవలు చిరస్మరణీయం అని కొనియాడారు. ఆయన కుటుంబ సభ్యులకు మంత్రి లోకేష్ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# ఉల్లి రైతులూ.. ఆందోళన వద్దు

- ధైర్యంగా ఉండాలి, మీకు అండగా ప్రభుత్వం
- రైతులు నష్టపోకూడదని సీఎం చంద్రబాబు చారిత్రక నిర్ణయాలు
- మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటా రూ.1200కు కొనుగోలు
- అదీ సరిపోదనే ఉద్దేశంతో హెక్టార్‌కి రూ.50 వేల సాయం
- వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు భరోసా



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలోని ఉల్లి రైతులు అధైర్యపడాల్సిన అవసరం లేదని, వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు. ఇంతకు ముందు ఉల్లి ధరలు పతనమైనప్పుడు రైతులు పడిన శ్రమ వృథా కాకుండా ప్రభుత్వం మార్కెట్ ఇంటర్వెన్షన్ ద్వారా ఉల్లిని కొనుగోలు చేసిందన్నారు. రాష్ట్రంలోని ఉల్లి రైతులు ఏ విధంగానూ నష్టపోకుండా ఆదుకోవాలనే ఉద్దేశంతో సీఎం చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకున్నారన్నారు. క్వింటాకు రూ.1200 ధరతో మార్కెటింగ్ శాఖ, మార్క్‌ఫెడ్ ద్వారా కర్నూలు మార్కెట్‌లో సుమారు రూ.18 కోట్ల విలువ గల ఉల్లిని ప్రభుత్వం సేకరించింది. ఇప్పటికే రూ.10 కోట్ల నగదును రైతుల ఖాతాలలో జమ చేసాం. మిగిలిన రూ.8 కోట్లను అతి త్వరలోనే రైతులకు అందచేయనున్నట్లు మంత్రి తెలిపారు. కేవలం మార్కెట్ జోక్యం ద్వారా ఉల్లి కొనుగోలు ఒక్కటే రైతులని ఆదుకోలేదనే ఉద్దేశంతో సీఎం చంద్రబాబు గతంలో ఏ ప్రభుత్వం తీసుకోనటువంటి చారిత్రాత్మక నిర్ణయం తీసుకుని ప్రతి హెక్టారుకు 50 వేలు అందచేయాలని నిర్ణయించారు. దీనితో వేలాది మంది ముఖ్యంగా కర్నూలు, కడప రైతులు భారీ నష్టాల బారిన పడకుండా ప్రభుత్వం ముందుగానే చర్యలు తీసుకుందని వివరించారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా, ఉల్లి రైతులకు హెక్టార్‌కు రూ.50,000 చొప్పున నష్టపరిహారం అందించేందుకు తీసుకున్న నిర్ణయం రైతుకు కొండంత అండగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో కర్నూలు జిల్లాలో 15232 హెక్టార్లలో, 23316 మంది రైతులకు రూ.76.16 కోట్లు, కడప జిల్లాలో 5681 హెక్టార్లలో, 6400 మంది రైతులకు రూ.28.41 కోట్లు మొత్తంగా 20,913 హెక్టార్లలో, 29,716 మంది రైతులకు రూ.104.57 కోట్ల రూపాయల లబ్ధి పొందబోతున్నారని, త్వరలోనే డబ్బులను రైతులకు అందచేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. రైతుల ప్రయోజనాలే తమ ప్రభుత్వానికి ప్రాధాన్యమని, ఏ ఒక్క రైతు కూడా నష్టపోకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఉల్లి పంటకు సంబంధించిన సమస్యలను ఆయా జిల్లాల్లో ప్రత్యేకంగా పరిశీలించి పరిష్కరించే ప్రక్రియ మొదలుపెట్టామన్నారు. వాతావరణ మార్పులు, అనుకోని మార్కెట్ ఒడిదుడుకులు వచ్చినా కూడా ప్రభుత్వం రైతు పక్షానే నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఉల్లి రైతులు ధైర్యంగా ఉండాలి. మీ సమస్యలు మా సమస్యలే. పంటకు తగిన రక్షణ, సరైన ధర కల్పించేందుకు ప్రభుత్వం మీతో ఉంది అని మంత్రి అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు.

### మోసం చేసిన వైసీపీ

2020లో వైసీపీ ప్రభుత్వం ఉల్లి ధర పడిపోయినప్పుడు కేవలం క్వింటాకు రూ.770 మద్దతు ధర ప్రకటించి రైతులు దగ్గర ఉల్లి కొనుగోలు చేయకుండా మోసం చేసిందని మంత్రి విమర్శించారు. జగన్ హయాంలో మార్క్‌ఫెడ్ ద్వారా కేవలం 129 మంది రైతుల నుండి 970 మెట్రిక్ టన్నుల ఉల్లిని మాత్రమే కొనుగోలు చేసి, రైతులకు కేవలం రూ.75 లక్షలు మాత్రమే చెల్లించారని ఆయన గుర్తుచేశారు. గత ప్రభుత్వం క్వింటాకు రూ.770 రూపాయలు నిర్ణయిస్తే , రైతుల శ్రేయస్సు కోసం సీఎం చంద్రబాబు ప్రత్యేక నిర్ణయంతో క్వింటాకు రూ.1200 పెట్టి మార్క్‌ఫెడ్ ద్వారా భారీగా కొనుగోలు జరిపించారని  అది కూడా సరిపోదనే ఉద్దేశంతో హెక్టార్‌కి రూ.50,000 సహాయంగా ఇస్తున్నామని మంత్రి తెలిపారు.

# డ్రగ్స్ దందా నిందితుడికి జగన్‌రెడ్డి వత్తాసు

- అడ్డంగా కొండారెడ్డి దొరికిపోతే ఆయన నేతృత్వంలో శిక్షణ కార్యక్రమాలా?
- విద్యార్థి సంఘ నేత ముసుగులో మాఫియా
- ఆయనను పార్టీ ఎందుకు సస్పెండ్ చేయలేదు
- 'డ్రగ్స్ వద్దంటుంటే.. తీసుకో బ్రో' అంటున్నారు
- వైసీపీ నేతలు యువతను నాశనం చేస్తున్నారు
- వారి భవిష్యత్ కోసం ఈగల్ వ్యవస్థ తీసుకొచ్చాం
- ఏడాదిన్నరలోనే గంజాయి రహిత రాష్ట్రంగా చేశాం
- హోంమంత్రి వంగలపూడి అనిత



మంగళగిరి (చైతన్యరథం): నేటి యువతే రేపటి భవిష్యత్తు అని నమ్మిన సిద్ధాంతంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన అడుగు జాడల్లో నడుస్తూ యువత భవిష్యత్తుపై ప్రత్యేక దృష్టి సారించిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ప్రజాప్రతినిధులంతా ఏక మై విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్న డ్రగ్స్, గంజాయిని సమూలంగా అంతమొందించాలని కట్టుబడి ఉన్నారని హోం మంత్రి అనిత తెలిపారు. గురువారం మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆమె మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు యువ తపై ఆధారపడి ఉంది. అందుకే గత ఒకటిన్నర సంవత్సరంగా ఈ దిశలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. తల్లిదండ్రు లు ఒక పూట తిని మరొక పూట తినకుండా పిల్లలను చదివించి భవిష్యత్తు బాగుండాలని ఆశపడతారు. వారికి భరోసా, ధైర్యం కల్పించడమే ఎన్డీఏ కూటమి లక్ష్యం. ఇందులో భాగంగా ఈగల్ వ్యవస్థను స్థాపించాం, దీని ఫలితంగా గంజా సాగును జీరో స్థాయి కి తగ్గించాం. ముఖ్యమంత్రి దిశానిర్దేశంతో "డ్రగ్స్ వద్దు బ్రో" నినాదాన్ని స్కూల్ స్థాయికి తీసుకెళ్లాం. 50 వేల స్కూళ్లలో అవ గాహన కార్యక్రమాలు నిర్వహించి డ్రగ్స్ నష్టాలు, ఎన్డీపీఎస్ చట్టాల గురించి విద్యార్థులకు తెలియజేశామని వివరించారు. యువగళం పాదయాత్ర సమయంలో చిత్తూరు జిల్లాలో ఒక తల్లి మొహం ముసుగు వేసుకొని తన ఆడబిడ్డను తీసుకొచ్చి, గంజా అలవాటు కారణంగా స్కూలు దూరమై లైంగిక దాడులు ఎదు ర్కొంటున్న విషయం వెల్లడించి "నా బిడ్డను కాపాడండి" అని వేడుకుంది. ఆ ఆవేదన చూసి రాష్ట్రంలో డ్రగ్స్ పేరు కూడా విని పించకుండా చేయాలని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకుందని వివరించారు. ఈగల్ సంస్థను ఐజీ స్థాయి అధికా రితో ఏర్పాటు చేసి పూర్తి అధికారాలు కల్పించామని తెలిపారు. కూటమి ప్రభుత్వం "డ్రగ్స్ వద్దు బ్రో" అంటుంటే, "డ్రగ్స్ తీసుకో బ్రో" అని యువతను నాశనం చేస్తున్నది వైసీపీ అని దుయ్య బట్టారు. అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్‌ను గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మార్చి పాఠశాల విద్యార్థుల బ్యాగుల్లోకి డ్రగ్స్ కల్చర్ తీసుకొచ్చిన ఘనత జగన్‌రెడ్డిదే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. యువత భవి ష్యత్తు గురించి మాట్లాడే అర్హత లేని పులివెందుల ఎమ్మెల్యే జగ న్‌రెడ్డి ఏ మొహం పెట్టుకుని యువతతో ట్రైనింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడని ప్రశ్నించారు.

**కొండారెడ్డి దందా జగన్‌కు తెలియదా?**

వైసీపీ విద్యార్థి విభాగం విశాఖ జిల్లా అధ్యక్షుడు పులగం కొండారెడ్డి ఇంజనీరింగ్ విద్యార్థులను టార్గెట్ చేసి డ్రగ్స్ దందా నడిపిస్తూ ఈగల్ విభాగానికి పట్టుబడ్డాడు. ఇది జగన్‌కు తెలి య దా? ఆయనకు తెలియకుండానే విద్యార్థి విభాగాధ్యక్షుడు దందా నడిపాడా అని ప్రశ్నించారు. విశాఖ కాలేజీల్లో తల్లిదండ్రులు కడుపు కట్టుకుని చదివిస్తుంటే, విద్యార్థి సంఘాల ముసుగులో డ్రగ్స్ అలవాటు చేస్తున్న వైసీపీ నాయకులతో మీటింగ్ పెడుతున్న జగన్‌రెడ్డికి సిగ్గు లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క రోజైన యువత భవిష్యత్తు కోసం ఆలోచించాడా జగన్‌రెడ్డి అని ప్రశ్నించా రు. రాష్ట్ర యువతపై ప్రేమ ఉంటే డ్రగ్స్ దందాలో దొరికిన కొండారెడ్డిని ఎందుకు సస్పెండ్ చేయలేదు? కొండారెడ్డి జగన్ రెడ్డికి దగ్గరి వ్యక్తి కాదా అని దుయ్యబట్టారు. ఇలాంటి వారితోనే గంజాయిని పెంచి పోషిస్తున్నారు. సిగ్గులేకుండా యువతతో మీటింగ్ పెట్టుకుంటున్నాడా జగన్ అని ప్రశ్నించారు.

**వైసీపీ పాలనలో దేశంలో డ్రగ్స్ దందా**

వైసీపీ పాలనలో దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడినా మూలాలు ఆంధ్రప్రదేశ్‌లోనే ఉండేవి. ఐదేళ్లలో డ్రగ్స్ మీద ఒక్క రివ్యూ మీటింగ్ కూడా నిర్వహించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో ఆరుగురు మంత్రులతో సబ్ కమిటీ ఏర్పా టు చేసి ఈగల్, టాస్క్‌ఫోర్స్, రైల్వేలతో సమన్వయంతో పని చేస్తున్నామని తెలిపారు. డ్రగ్స్, గంజా ఎక్కడ దొరికినా పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వైసీపీ పాలనలో అమాయక విద్యార్థులను టార్గెట్ చేసి యూనివర్సిటీల్లో దందా నడిపి జీవితాలు నాశనం చేశారు. ఎన్డీపీఎస్ చట్టం ప్రకారం శిక్ష పడితే వారి భవిష్యత్తు పోతుందని జగన్‌రెడ్డి ఆలోచించాడా అని ప్రశ్నించారు. వైసీపీ ముఠా ధన దాహం వల్లే విద్యార్థుల జీవితాలు నాశనం అయ్యాయని దుయ్య బట్టారు. డ్రగ్స్, భూకబ్జాలు, రౌడీయిజం, హత్యలకు నడిపించు కోవడానికే విశాఖను రాజధాని చేస్తానన్నాడా అని ప్రశ్నించారు.

**వైసీపీ నేతలకు పిల్లలను దూరంగా ఉంచాలి**

విశాఖను ఎకనామిక్, ఇండస్ట్రియల్ హబ్‌గా తయారు చేయడానికి ముఖ్యమంత్రి, ఐటీ మంత్రి నారా లోకేష్ ప్రపంచ దేశాలు తిరిగి కంపెనీలు తీసుకొస్తున్నారని ప్రస్తావిం చారు. టీసీఎస్, స్టీల్ ఫ్యాక్టరీ, ఏటీసీ టైర్స్ వంటి సంస్థలతో లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని తెలిపారు. కూటమి పాలనలో రాష్ట్రం చుట్టుపక్కల రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందని ఆనందం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి. వైసీపీ లాంటి పార్టీలు, వ్యక్తులతో పిల్లలను దూరంగా ఉంచండని ఆమె హితవు పలికారు. జగన్ తప్పుడు ప్రచారాలు, ఫేక్ న్యూస్‌తో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాడు. ఏలూరు, కర్నూలు ఘటనల్లో తప్పుడు ఆర్టికల్స్ రాసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి వారిపై కేసులు పెడతామని హెచ్చరించారు. కొండారెడ్డిని సస్పెండ్ చేయకపోవడం డ్రగ్స్‌కు జగన్‌రెడ్డి పరోక్ష మద్దతే అని దుయ్యబట్టారు. ఎవరైనా డ్రగ్స్‌తో దందా నడిపిస్తే ఈగల్ కన్ను గమనిస్తుందని ఆమె హెచ్చరించారు. యువత భవిష్యత్తు కాపాడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

# త్వరలో సీఎం చంద్రబాబు ఉత్తరాంధ్ర జిల్లాల పర్యటన



- ఇరిగేషన్ ప్రాజెక్టులను పరిశీలించి దిశానిర్దేశం
- రెండేళ్లలో కీలకమైన వాటిని పూర్తిచేసేలా ప్రణాళికలు
- కూటమి వచ్చాక ఉత్తరాంధ్ర ప్రాజెక్టులపై ప్రత్యేక శ్రద్ధ
- తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీరే లక్ష్యం
- జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు

అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నెలలో ఉత్తరాంధ్ర జిల్లాల్లో పర్యటించి పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తిచేసేలా అధికారులకు దిశా, నిర్దేశం చేయను న్నారని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. గురువారం అమరావతి సచివాలయంలో ఉత్తరాంధ్ర ఇరిగేషన్ ప్రాజెక్టుల పనుల పురోగతిపై సంబంధిత అధికారులు, ఏజెన్సీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఉత్తరాంధ్రలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఒక్క రూపాయి ఖర్చు చేయకుండా, నాడు 2014-19 టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు చేపట్టిన ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పనులను సైతం జగన్ నిలిపేశాడు అని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం చంద్రబాబు ఉత్తరాంధ్ర ప్రాజెక్టు లకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని, రాబోయే రెండేళ్లలో రూ.2 వేల కోట్లు పైగా ఖర్చు చేసి కీలక ప్రాజెక్టులు పూర్తి చేయాలని సూచించారని తెలిపారు. బీఆర్ఆర్ వంశధార, తోటపల్లి, వంశధార-నాగావళి లింక్, జంఝావతి రిజర్వా యర్, హీర మండలం లిఫ్ట్, నాగావళి- చంపావతి, మహేంద్ర తనయ, తారకరామతీర్థసాగర్, మడ్డువలస రిజర్వాయర్, వంటి కీలకమైన ప్రాజెక్టులను పూర్తి చేసేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామని చెప్పారు. ఈ తొమ్మిది ప్రాజెక్టులను ప్రాధాన్యతా ప్రాజెక్టులుగా గుర్తించి వాటి పనులతో పాటు ఆర్అండ్ఆర్, మిగిలిన పనులపై సైతం ప్రత్యేక దృష్టిపెట్టాలని సూచించారు. ఈ ప్రాజెక్టులు పూర్తి చేయడం ద్వారా ఉత్తరాంధ్రలో 1.24 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు సాగులోకి రావడంతో పాటు, మరో 2.48 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ సాధ్యమౌ తుందని గుర్తించామన్నారు. ఇలా తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు సాగులోకి తీసుకురావడంతో పాటు, కరువు ప్రాంతా లకు ప్రయోజనం కల్గించే ఈ ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టామని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర ప్రజల రుణం తీర్చుకు నేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోందని, గత వైసిపి ప్రభుత్వం ఇరిగేషన్ రంగాన్ని విధ్వంసం చేస్తే, కూటమి ప్రభుత్వం చివరి ఎకరం వరకు సాగు నీరందించేలా ఇరిగేషన్ రంగాన్ని గాడిలో పెడుతోందని తెలిపారు. ఈ సమావేశంలో జలవనరుల శాఖ సలహాదారు ఎం.వెంకటేశ్వరరావు, ఉత్తరాం ధ్ర ప్రాజెక్టుల సీఈలు, ఎస్ఈలు, ఈఈలు, ఉన్నతాధికారులు, ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.



# గురుకులాలు, వసతిగృహాలపై సీఎం ప్రత్యేక శ్రద్ధ

- రూ.143 కోట్లతో వాటికి మరమ్మతులు చేయించాం
- నీట్, ఐఐటీ ఎక్సలెన్సీ సెంటర్లు 10కి పెంచాం
- పేద విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలన్నది లక్ష్యం
- అందు కోసం ఎంత ఖర్చునైనా ప్రభుత్వం భరిస్తుంది
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి
- అమరావతి అంబేద్కర్ గురుకులంలో తనిఖీలు

అమరావతి: అంబేద్కర్ గురుకులాలు, సంక్షేమ వసతిగృహాల విద్యార్థుల సంక్షేమం, ఆరోగ్యంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ పెట్టారని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి అన్నారు. గురువారం అమరావతిలోని అంబేద్కర్ బాలిక ల గురుకుల పాఠశాలలో మంత్రి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పాఠశాలలోని వంట గది, మరుగుదొడ్లు, తరగతి గదులు మంత్రి పరిశీలించి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16 నెలల్లోనే అంబేద్కర్ గురుకులాలు, సాంఘిక సంక్షేమ వసతిగృహాల విద్యార్థుల కోసం రూ.400 కోట్లు కేటా యించాం. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నాం. రాష్ట్రంలోని గురుకులాల్లో నీట్, ఐఐటీ ఎక్సలెన్సీ సెంటర్లు 10 కి పెం చాం. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ఉమ్మడి జిల్లాకొక ప్రత్యేక వైద్య అధికారిని నియమించాం. పేద విద్యార్థులు సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నది సీఎం చంద్రబాబు లక్ష్యమని, వారి కోసం ఎంత ఖర్చునైనా భరిస్తుందన్నారు. విద్యార్థుల తన దృష్టికి తీసుకువచ్చిన పాఠశాలలోని సమస్యలు వెంటనే పరిష్కరిస్తానని తెలిపారు.

# రాజకీయ రంగులు లేకుండా విద్యార్థులకు యూనిఫామ్

- మెరుగైన విద్యా వ్యవస్థ స్థాపనకు మంత్రి లోకేష్ కృషి
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్
- 450 మంది విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు
- రూ.4.75 కోట్లతో బీటీ రోడ్డుకు శంకుస్థాపన
- 90 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు



అద్దంకి (చైతన్యరథం): రాష్ట్ర చరిత్రలో రాజకీయ రంగులతో సంబంధం లేకుండా పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన యూని ఫామ్, బెల్ట్, బ్యాగ్ అందజేశామని విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో మెరుగైన విద్యా వ్యవస్థను నెలకొల్పేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని తెలిపారు. గురువారం అద్దంకి నియోజకవర్గం బల్లికురవ మండ లం కొప్పెరపాడు జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు 430 సైకిళ్లను ఉచితంగా మంత్రి గొట్టిపాటి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసిస్ట్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో పాటు నెడ్‌క్యాప్ సంస్థల సీఎస్ఆర్ నిధులతో విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను అందించామన్నారు. వీటితో పాటు మరో 9 మంది దివ్యాంగులకు ట్రై సైకిళ్లను పంపిణీ చేసినట్లు వెల్లడించారు. విద్యార్థుల్లో పోటీతత్వం పెరగాలని మంత్రి విద్యార్థులకు సూచిం చారు. తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందించేందుకు మెగా డీఎస్సీ ద్వారా 16,300కు పైగా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశా మని పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం 90 మంది లబ్ధిదారు లకు సీఎం సహాయనిధి చెక్కులు, ఎల్వోసీలను అందజేశారు.

**రూ. 4.75 కోట్లతో బీటీ రోడ్డు**

బల్లికురవ మండలం కొత్తూరు గ్రామంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. రూ.4.75 కోట్ల వ్యయంతో కొప్పెరపాడు-జమ్మలమడక గ్రామాల మధ్య నిర్మించ నున్న ఈ బీటీ రోడ్డు పూర్తయితే స్థానిక ప్రజల రాకపోకలు మరింత సులభతరం కానున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో బీటీ రోడ్ల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను కోరిన వెంటనే మంజూరు చేశారని గుర్తు చేశారు. అనంతరం కొత్తూరులో వ్యవసాయ సహకార పరపతి సంఘం గోడౌన్‌లో ఎరువుల నిల్వలను స్వయంగా పరిశీలించారు. అనంత రం రైతులతో మాట్లాడి వారికి అవసరమైన ఎరువులు సమయా నికి అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతులు ఇబ్బందులు పడకుండా సమయానికి ఎరువులు, విత్తనాలు అందేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

# అధికారుల జోలికొస్తే..సహించేది లేదు

- ఇది జగన్ సైకో ప్రభుత్వం కాదు..కూటమి ప్రభుత్వం
- వైసీపీ గూండాలు, ఆకు రౌడీలు ఒళ్లు దగ్గర పెట్టుకోవాలి
- రోళ్ల ఎంపీడీవోపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం
- టీటీడీ పాలకమండలి సభ్యుడు, ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు



అనంతపురం (చైతన్యరథం): కూటమి పాలనలో వైసీపీ గూండా లు, ఆకురౌడీల ఆటలు సాగవని టీటీడీ పాలకమండలి సభ్యుడు, ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు హెచ్చరించారు. శ్రీ సత్యసాయి జిల్లా మడ కశిర నియోజకవర్గం రోళ్ల మండల ఎంపీడీవో నాగేశ్వరశాస్త్రిపై వైసీపీ గూండా విజయరంగేగౌడ్ చేసిన దాడిని ఆయన ఖండిం చారు. ఇది ప్రభుత్వంపై దాడిగా పరిగణిస్తున్నాం. రాష్ట్రంలో ప్రజ లు పారదర్శకంగా ఎన్నుకున్న విజనరీ లీడర్ చంద్రబాబు సార థ్యంలోని ప్రజా సంక్షేమ ప్రభుత్వం అధికారంలో ఉంది. కూటమి పాలనలో గూండాలు, ఆకురౌడీల ఆటలు సాగవని హెచ్చరించా రు. వైసీపీ నేతలు, రౌడీలు, గూండాలు, ఆకురౌడీలు, పిల్లరౌడీలు ఒళ్లు దగ్గర పెట్టుకుని వ్యవహరించాలని హితవుపలికారు. ప్రజల మన్ననలు పొందలేని చేతకాని దద్దమ్మలు ఆ కోపాన్ని అధికారుల పై చూపించడం దుర్మార్గమని ధ్వజమెత్తారు. జగన్‌రెడ్డి సైకో పాలనలో విచ్చలవిడిగా రెచ్చిపోతే ఈ ప్రభుత్వం చూస్తూ ఊరు కోదు. కారణాలు ఏమైనా కావొచ్చు..ప్రభుత్వ అధికారిని దుర్భాష లాడడం, పిడిగుద్దులు గుద్దడం పూర్తిగా ఆటవిక చర్య..దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. విజయరంగే గౌడ్ చేతిలో దాడికి గురైన రోళ్ల ఎంపీడీఓ నాగేశ్వరశాస్త్రికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని తెలిపారు.

# భూమిని కౌలుకు తీసుకుని ఆక్రమించారు





- అడిగితే కొనుక్కోమని బెదిరిస్తున్నారు
- ఉద్యోగం పేరుతో రూ.1.20 లక్షలకు టోకరా
- ప్రజావినతుల కార్యక్రమంలో బాధితుల ఫిర్యాదు

మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో హోం మంత్రి వంగలపూడి అనిత, కార్యాలయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు అర్జీలు స్వీకరించారు. ఎన్టీఆర్ జిల్లా రెడ్డిగూడెం మండలం పాత నాగులూరు గ్రామానికి చెం దిన తులుమేల్లి శారద సమస్యను వివరిస్తూ తమ గ్రామంలో తమకు చెందిన ఎకరా 30 సెంట్ల భూమిని కొందరు కౌలుకు తీసుకుని తిరిగి ఇవ్వడం లేదని వాపోయారు. తన తల్లి బుట్ట మంగమ్మ.. పక్క గ్రామమైన రామనపాడు చెందిన కొందరు వ్యక్తులకు ఈ భూమిని కౌలుకు ఇచ్చారన్నారు. ఆమె మరణా నంతరం ఆ భూమిని సదరు వ్యక్తులను తిరిగి ఇమ్మనగా భూమి కొనుక్కోమన్నామని బెదిరిస్తున్నారని ఫిర్యాదు చేశారు.

**భూమి కబ్జా చేసి అమ్ముకున్నారు**

ఏలూరు జిల్లా నూజివీడు మండలం గొల్లపల్లి గ్రామానికి పొట్లూరు పద్మజ రాణి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో దేవస్థానానికి చెందిన సర్వే నెం. 130 లోని 9.50 సెంట్ల వ్యవసాయ భూమి ఉంది. దానిలో 2.20 సెంట్లు భూమిని పొట్లూరి సత్యానారాయణ ఆక్రమించుకుని కొత్తపల్లి గ్రామానికి చెందిన వేణుగోపాలచారికి విక్రయించారు. తమకు సత్యానారాయణ నుంచి ప్రాణహాని ఉంది. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు.

**ఉద్యోగం ఇప్పిస్తామని మోసగించారు**

ఎన్టీఆర్ కృష్ణా జిల్లా మాచవరంకు చెందిన వీరంకి అనిల్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. నాగరాజు కంతేటి అనే వ్యక్తి కన్సల్టెన్సీ నుంచి ఫోన్ చేసి తనకు ఫేక్ ఉద్యోగ నియా మకం లెటర్ ఇచ్చి రూ.1,20,000 తీసుకున్నట్లు వివరించారు. మాచవరం పోలీసుస్టేషన్‌కు ఫిర్యాదు చేయడానికి వెళితే అక్కడ తనలాగే చాలా బాధితులు ఫిర్యాదులు చేసినట్లు పోలీసులు తెలి పారన్నారు. దీనిపై ఇదివరకే కేసు నమోదైందని..తన పేరు కూడా అందులో అటాచ్ చేస్తామని పోలీసులు తెలిపినట్లు వివరించాడు. ఉద్యోగం కోసం డబ్బులు అప్పుచేసి ఇచ్చాను. వారిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరారు.

## సత్యసాయి శతాబ్ది వేడుకలకు మంత్రి సత్యకుమార్‌కు ఆహ్వానం



అమరావతి(చైతన్యరథం): సత్యసాయి జిల్లా పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో నిర్వహించే భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100వ జయంతి (శతాబ్ది) వేడుకలకు నిర్వాహకులు వైద్య ఆరో గ్య మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను ఆహ్వానించారు. సత్య సాయి సెంట్రల్ ట్రస్టు ఏపీ అధ్యక్షుడు ఆర్.లక్ష్మణరావు సూచన మేరకు ఆహ్వాన పత్రికను ట్రస్టు ప్రతినిధులు గురువారం ఏపీ సచివాలయంలోని కార్యాలయంలో మంత్రికి అందజేశారు.

**రాష్ట్ర కార్యక్రమంగా వేడుకలు**

భగవాన్ సత్యసాయిబాబా 100వ జయంతి వేడుకలను రాష్ట్ర కార్యక్రమంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు గతనెల 30న రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర టూరిజం, యువజన సర్వీసుల శాఖ నేతృత్వం లో ఈ వేడుకలు నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెల 13 నుంచి 23 వరకు వేడుకలను నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది.

## సచివాలయ వ్యవస్థలో సమూల మార్పులు

- ప్రజల కోరిక వాటి పేరు మార్చబోతున్నాం
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి

అమరావతి (చైతన్యరథం): గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమగ్ర మార్పులు తీసుకొస్తున్నారని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల వద్దకే పాలనను పరిచయం చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదేనని బ్లూ మీడియా గుర్తుంచుకోవాలి. క్రెడిట్ చోరీ అని బ్లూ మీడియా అనడం సిగ్గు చేటు, క్రెడిట్ చోరీలో జగన్‌ని మించిన వారు లేరు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు ప్రమోషన్లు లేకుండా, వ్యవస్థపై పర్యవేక్ష ణ లేకుండా సచివాలయ వ్యవస్థను జగన్ అస్తవ్యస్తంగా తయారు చేశారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు కనీసం జూని యర్ అసిస్టెంట్ పే స్కేల్ కూడా ఇవ్వకుండా జగన్ వారి జీవితా లతో ఆడుకున్నారు. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థలో ముఖ్య మంత్రి చంద్రబాబు సమగ్ర మార్పులు తీసుకొస్తున్నారు. సచివాల య ఉద్యోగులకు ప్రమోషన్ ఛానల్ కల్పించాం. జిల్లా, మండల, గ్రామ స్థాయిలో మూడు అంచల వ్యవస్థను తీసుకొస్తున్నాం. సచివాలయ ఉద్యోగుల అభ్యర్థన మేరకు యూనిఫామ్ నిబంధన తొలగించాం. ప్రజల కోరిక మేరకే గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ పేరు మార్చుతున్నామని, ప్రజలందరికీ ఆమోదయోగ్యమై న పేరు పెట్టబోతున్నామని తెలిపారు.

# నిరుపేదలకు 'కోటి' భరోసా



**- ఆపదలో ఉన్న కుటుంబాలకు సీఎం సహాయనిధి వరం**

**- లబ్ధివారులకు చెక్కుల పంపిణీలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు**

నర్సీపట్నం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ప్రజాసేవే పరమావధిగా పనిచేస్తోందని, ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తోందని రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారికి అండగా నిలిచే క్రమంలో, ఇప్పటివరకు 102 మంది లబ్ధిదారులకు సుమారు ఒక కోటి రూపాయల ఆర్థిక సహాయాన్ని సీఎంఆర్ఎఫ్ ద్వారా అందించగలిగామని ఆయన వెల్లడించారు. గురువారం నర్సీపట్నంలోని స్పీకర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో, నియోజకవర్గంలోని పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. 11 మంది లబ్ధిదారులకు రూ. 5,47,527 విలువైన చెక్కులను స్పీకర్ స్వయంగా అందజేశారు. లబ్ధిదారుల్లో నర్సీపట్నం మున్సిపాలిటీ నుండి ఇద్దరు, రూరల్ మండలం నుండి ఇద్దరు, మాకవరపాలెం మండలం నుండి ముగ్గురు, నాతవరం మండలం నుండి నలుగురు ఉన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందించడమే తమ లక్ష్యం అన్నారు. భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం సహాయనిధి ఫలాలు అందేలా వ్యక్తిగత చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, మాకవరపాలెం, నాతవరం మండలాల పార్టీ అధ్యక్షులు ఆర్ వై పాత్రుడు, నందిపల్లి వెంకటరమణ, ఇతర ముఖ్య నాయకులు, మున్సిపాలిటీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# పత్తి రైతులను ఆదుకోండి

**- కేంద్రానికి మంత్రి అచ్చెన్నాయుడు వినతి**

**- కేంద్ర టెక్స్‌టైల్స్ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు లేఖ**



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో పత్తి రైతులను ఆదుకునేందుకు కేంద్రం సహకరించాలని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు రాష్ట్రంలో పత్తి రైతుల సమస్యలపై కేంద్ర టెక్స్‌టైల్స్ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు గురువారం మంత్రి అచ్చెన్నాయుడు లేఖ రాశారు. మొంథా తుఫాను ప్రభావంతో పత్తి పంట తీవ్రంగా దెబ్బతిందని, రైతులు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) కంటే తక్కువ ధరలకు పత్తి అమ్ముకోవాల్సి వస్తోందని లేఖలో వెల్లడించారు. రాష్ట్రంలో 2025-26 ఖరీఫ్ సీజన్‌లో 4.56 లక్షల హెక్టార్లలో పత్తి సాగు చేయగా, 8 లక్ష మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సీఎం యాప్ (జవీ¬ౄౠ), ఆధార్ ఆధారిత ఈ-పంట వ్యవస్థ ద్వారా పత్తి కొనుగోళ్లు డిజిటల్ విధానంలో నిర్వహిస్తోందని తెలిపారు. కేంద్రం ప్రవేశపెట్టిన కపాస్ కిసాన్ యాప్ (ఖుజుఖుం ఖఱయిఖఅ¬ూజుూజు)ను రాష్ట్ర సీఎం యాప్‌తో అనుసంధానం చేసిన తర్వాత సాంకేతిక సమస్యలు తలెత్తి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని లేఖలో వివరించారు.

రైతుల సౌకర్యం కోసం పలు చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రిని అచ్చెన్నాయుడు కోరారు. కాపాస్ కిసాన్ యాప్ నుండి సీఎం యాప్‌కు రైతు వివరాలు రియల్ టైమ్‌లో సమన్వయం అయ్యేలా చేయాలి. రైతులు తమ సమీప జిల్లాలోని జిన్నింగ్ మిల్లుల్లో పత్తి విక్రయించుకునే విధంగా మ్యాపింగ్ చేయాలి. రైతులు దూరప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 జిన్నింగ్ మిల్లులను ఒకేసారి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి. కాపాస్ కిసాన్ యాప్ కోసం గుంటూరులో ప్రత్యేక సాంకేతిక సిబ్బందిని నియమించాలి. వాతావరణ పరిస్థితుల కారణంగా తేమ శాతం 12 నుండి 18% వరకు ఉన్న పత్తిని కూడా అనుపాత తగ్గింపులతో కొనుగోలు చేయాలి. వర్షానికి తడిసిన లేదా రంగు మారిన పత్తిని కూడా తగిన ధర తగ్గింపులతో కొనుగోలు చేయాలి.

ఈ చర్యలు రైతుల్లో ఏర్పడిన అసంతృప్తిని తగ్గించి, పత్తి రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తాయన్నారు. సహజ విపత్తుతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో కేంద్రం తక్షణ సహకారం అందించాలని కేంద్ర మంత్రిని మంత్రి అచ్చెన్నాయుడు కోరారు.

## మంత్రి లోకేష్ ఆలోచనలతో..

# ఏపీలో కొత్త శిఖరాలకు విద్యారంగం

**- కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఉద్ఘాటన**

**- సైన్స్ ఎక్స్‌పోజర్ టూర్‌లో ఢిల్లీకి 52 మంది విద్యార్థులు**

**- తన నివాసంలో కేంద్రమంత్రి ఆతిథ్యం**

**- ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో అసాధారణ ప్రతిభకు అభినందనలు**



న్యూఢిల్లీ (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంతో ఆంధ్రప్రదేశ్‌లో విద్యా రంగం కొత్త శిఖరాలను అధిరోహిస్తోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. సైన్స్ ఎక్స్‌పోజర్ టూర్‌లో భాగంగా దేశ రాజధాని ఢిల్లీ వెళ్లిన ఏపీలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 52 మంది విద్యార్థులు గురువారం సాయంత్రం రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడిని ఢిల్లీలోని ఆయన నివాసంలో కలుసుకున్నారు. దీనిపై రామ్మోహన్ నాయుడు ఎక్స్ వేదికగా స్పందించారు. ఢిల్లీలోని తన నివాసంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన 52 మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు ఆతిథ్యం ఇవ్వడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అన్న నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమానికి హృదయపూర్వక అభినందనలు. ఇలాంటి ముందుచూపు కార్యక్రమాల ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో విద్యా రంగం కొత్త శిఖరాలను అధిరోహిస్తోంది. గ్రామీణ ప్రాంతాలు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రాకెట్రీ, స్పేస్ సైన్స్, ఏరోస్పేస్ ఇంజనీరింగ్‌తో పాటు సాంస్కృతిక వారసత్వం వంటి రంగాల్లో విలువైన అవగాహన ఏర్పడుతుంది. ఈ 52 మంది విద్యార్థులకు ఇది తొలి విమానయానం కావడం విశేషం. వారితో మాట్లాడినప్పుడు ఒక చిన్న ప్రయాణం కూడా ఎంతటి పెద్ద కలలకి రెక్కలివ్వగలదో అనిపించింది. వారి ఆలోచనల్లోని స్పష్టత, మాటల్లో ధైర్యం, ముందుకు సాగాలనే పట్టుదల నన్ను ఎంతో ప్రభావితం చేసింది. ప్రభుత్వ పాఠశాలల నుంచి వస్తున్న ఈ అసాధారణ ప్రతిభ కలిగిన విద్యార్థులను చూస్తే గర్వంగా ఉంది. ఇలాంటి అవకాశాలు వారిని వికసిత్ ఆంధ్ర - వికసిత్ భారత్ నిర్మాణంలో భాగస్వాములుగా తీర్చిదిద్దుతాయని విశ్వసిస్తున్నట్లు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

### కైట్ ఇంజనీరింగ్ కళాశాల సందర్శన

సైన్స్ ఎక్స్‌పోజర్ టూర్‌లో భాగంగా ఏపీలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 52 మంది విద్యార్థులు దేశ రాజధాని ఢిల్లీలో పర్యటిస్తున్నారు. ఈ కార్యక్రమం కోసం జిల్లాకు ఇద్దరు చొప్పున 52 మంది విద్యార్థులను అధికారులు ఎంపిక చేశారు. సమగ్ర శిక్ష అభియాన్, ఏపీ సైన్స్ సిటీ విభాగాల ఆధ్వర్యంలో విద్యార్థులు ఢిల్లీ వెళ్లారు. తొలి రోజు గురువారం ఘజియాబాద్ లోని కైట్ ఇంజనీరింగ్ కాలేజీలో రాకెట్ పరిజ్ఞానంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. రాకెట్ పనితీరు, తయారీ తదితర విషయాలపై విద్యార్థులకు కైట్ ఇంజినీరింగ్ కాలేజీ అధ్యాపకులు ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. విద్యార్థులు శుక్రవారం ఢిల్లీలోని రష్యన్ కల్చర్ సెంటర్‌కు వెళ్లనున్నారు. అక్కడ భారత్-రష్యా స్పేస్ సంబంధాలు, స్పుత్నిక్ తయారీ వంటి అంశాలను విద్యార్థులకు రష్యా అధికారులు వివరిస్తారు. శనివారం జాతీయ సైన్స్ మ్యూజియం, రాకెట్ వర్క్ షాప్, మోడల్ రాకెట్ తయారీ, నెహ్రూ ప్లానిటోరియం, ప్రధాని సంగ్రహాలయాన్ని సందర్శించనున్నారు..

### కలలు నిజమైన వేళ!

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల జీవితాల్లో ఊహించని అద్భుతం ఆవిష్కృతమైంది. పల్లెటూరి చదువుల నుంచి దేశ రాజధాని వైపు సాగే 'సైన్స్ ఎక్స్‌పోజర్ టూర్ టు న్యూఢిల్లీ' కార్యక్రమం కింద వారికి అపూర్వమైన అవకాశం దొరికింది. ఇప్పటి వరకు కేవలం కలగానే మిగిలిన విమాన ప్రయాణం నేడు వారి కళ్ల ముందు సాకారమైంది.

వారిని విమానం ఎక్కిస్తూ.. మీ ముఖాల్లోని సంతోషం రాష్ట్ర విద్యావ్యవస్థకు గర్వకారణం. సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనలకు అనుగుణంగా... గ్రామీణ విద్యార్థులకు ప్రాధాన్యత ఇస్తూ, వారిలో శాస్త్రీయ దృక్పథాన్ని ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామని అధికారులు వారికి వివరించారు.

తొలిసారి విమాన ప్రయాణ అనుభూతిని పొందుతున్న ఈ విద్యార్థులకు ఇది కేవలం పర్యటన మాత్రమే కాదు, వారి ఆలోచనలకు కొత్త రెక్కలు తొడిగే గొప్ప అవకాశం. పుస్తకాల్లోని చదువుకే పరిమితం కాకుండా, ప్రాక్టికల్‌గా సైన్స్ అండ్ టెక్నాలజీని అర్థం చేసుకోవడానికి ఈ టూర్ ఎంతో ఉపకరిస్తుంది. ఇది కేవలం పర్యటన కాదు, వారి సృజనాత్మకత, క్లిష్టతరమైన ఆలోచనా విధానాన్ని పెంపొందించే అద్భుతమైన అవకాశం. ఈ ఎడ్యుకేషన్ టూర్ వారి జీవితంలో అపూర్వ ఘట్టంగా మిగిలిపోతుంది.

# లండన్‌లో ఏపీ పర్యాటకానికి విస్తృత ప్రచారం

**- మూడో రోజు పర్యటనలో మంత్రి కందుల దుర్గేష్**

**- అంతర్జాతీయ టూర్ ఆపరేటర్లతో వరుస భేటీలు**

**- ఆయా దేశాల టూరిజం విధానాలపై సమగ్ర ఆరా**

**- వచ్చే ఏడాది సౌదీలో అరేబియన్ ట్రావెల్ మార్కెట్**

**- హాజరుకావాలని మంత్రికి ఆ దేశ ప్రతినిధుల ఆహ్వానం**

**- ఇండియన్ హైకమిషన్ హైటీ కార్యక్రమానికి హాజరు**

లండన్: దక్షిణ భారతదేశ పర్యాటకానికి ఏపీ ముఖ ద్వారమని, రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకురావాలని మంత్రి కందుల దుర్గేష్ లండన్ వేదికగా వరల్డ్ ట్రావెల్ మార్కెట్‌లో ఆయా దేశాల ప్రతినిధులను కోరారు. మూడోరోజు లండన్ పర్యటనలో భాగంగా వరల్డ్ ట్రావెల్ మార్కెట్ -2025 ప్రదర్శనలో ఏర్పాటు చేసిన ఇతర రాష్ట్రాలు, దేశాల స్టాల్స్‌ను, టూరిజం బోర్డులను మంత్రి పరిశీలించారు. అదేవిధంగా ఉమ్మడి మార్కెటింగ్ ప్రచారం కోసం వివిధ దేశాల, రాష్ట్రాల టూరిజం అధికారులతో అనుసరిం చాల్సిన వ్యూహాలపై చర్చించారు. ఇతర దేశాల, రాష్ట్రాల్లో పర్యాటక అభివృద్ధికి అనుసరిస్తున్న విధానాలు, అభివృద్ధి ప్రణాళికపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా సౌదీ, రియాద్, మాల్దీవులు, కొలంబియా, శ్రీలంక, వియత్నాం, ఆస్ట్రియా, థాయి లాండ్, జర్మనీ, సింగపూర్, ఇటలీ, స్వీడన్, పోలాండ్, టర్కీ దేశాల టూరిజం రంగంలో అవలంబిస్తున్న విధానాలను అడిగి తెలుసుకు న్నారు. ఆయా దేశాల ప్రతినిధులతో భేటీ అయి సుదీర్ఘంగా చర్చిం చారు. అనంతరం వచ్చే ఏడాది సౌదీలో నిర్వహించనున్న అరేబియన్ ట్రావెల్ మార్కెట్ కు హాజరుకావాలని ఆ దేశ ప్రతినిధులు మంత్రి దుర్గేష్‌ను ఆహ్వానించారు. డబ్ల్యూటీఎం ప్రదర్శన వేదికగా అంతర్జాతీయ దిగ్గజ



కంపెనీలతో పరిచయాలు ఏర్పరుచుకోవ డంతో పాటు రాష్ట్ర పర్యాటక వాణిని మంత్రి దుర్గేష్ వినిపించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక ప్రాంతాలపై పలు దేశాల టూర్ ఆపరేటర్లు, ట్రావెలర్లు ఆసక్తి కనబరిచారు. ఏపీ పర్యాటక ప్రాంతాల విశిష్టత, భౌగోళిక సమాచారాన్ని ఆయా సంస్థల ప్రతినిధులు తీసుకున్నారు. ఈ క్రమంలో మంత్రి దుర్గేష్ ఏపీ పర్యాటకానికి విస్తృత ప్రచారం కల్పించారు. అంతేగాక రాష్ట్రంలోని పర్యాటక, చారిత్రక, వారసత్వ సంపదకు ప్రతీకగా నిలిచిన ప్రదేశాల వైపు పర్యాటకులను ఆకర్షించేందుకు ఆంధ్రప్ర దేశ్ పర్యాటక శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టిందని, డిజిటల్ మాధ్య మాల్లో పర్యాటక ప్రాంతాలకు ప్రచారం కల్పిస్తున్నామని తెలిపారు. ఈ సంద ర్భంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల ప్రత్యేకత లపై వేర్వేరుగా రూపొందించిన వీడియోలను చూపించారు. అదే విధంగా టూరిజం ప్రాంతా లపై రూపొందించిన బుక్‌లెట్‌ను అందించారు. నూతన పర్యాటక పాలసీ పత్రాలను అందజే శారు. రాష్ట్ర పర్యాటక రంగానికి ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలు, ప్రోత్సాహ కాలను అక్కడికి వచ్చిన మైస్, కార్పొరేట్, ట్రావెల్, టెక్నాలజీ రంగాల జాతీయ, అంతర్జాతీయ ఆపరేటర్లకు వివరించారు. ఈ సందర్భంగా నవంబరు 14,15 తేదీల్లో విశాఖపట్నంలో జరిగే భాగస్వామ్య సదస్సుకు హాజరుకావాలని ఇన్వెస్టర్లను ఆహ్వానించారు. కార్యక్రమం అనంతరం ఇండియన్ హైకమిషన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన హైటీ కార్యక్రమానికి హైకమిషనర్ హెచ్.ఈ. విక్రమ్ కె.దొరైస్వామితో కలిసి మంత్రి దుర్గేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, కేంద్ర సహకారంతో ఏపీ పర్యాటక రంగం వృద్ధిని, టూరిజం సెక్టార్‌లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించి పెట్టుబడులను ఆహ్వానించారు.

## పారిశ్రామిక ప్రగతిలో మహిళలు భాగస్వాములు కావాలి

●యువత పరిశ్రమల స్థాపనలో ముందడుగు వేయాలి

●రావులపాలెం అవగాహన సదస్సులో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



రావులపాలెం (చైతన్యరథం): యువత, మహిళలు పరిశ్రమల స్థాపనలో ముందడుగు వేసి, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వినియోగించుకోవాలని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. రావులపాలెం శ్రీ కృష్ణదేవరాయ కాపు కళ్యాణమండపంలో ఎంఎస్ఎమ్ అవగాహన సదస్సు జరిగింది. డీఆర్డీఏ పీడీ సాయినాథ్ జయచంద్ర, ఇండస్ట్రియల్ మేనేజింగ్ డైరెక్టర్ అరుణ, ఫిషరీస్ ఏడి వర్ధన్, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రాజు, పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎమ్ఈ జోనల్ మేనేజర్ శ్రీనివాస్, నాబార్డ్ బ్యాంకు మేనేజర్ స్వామి నాయుడు,ఎపీడీవో చాగంటి సుబ్రహ్మణ్యం, ఆకుల రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ... పారిశ్రామికాభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. స్థానిక వనరులను వినియోగించి కొబ్బరి, అరటి, చేపల ఉత్పత్తుల ఆధారిత అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవచ్చని సూచించారు. యువత తమ కాళ్లపై తాము నిలబడిలా ప్రభుత్వం అందించే ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకోవాలి. గ్రామీణ యువత, మహిళలు పరిశ్రమలు స్థాపించి తమ కుటుంబ ఆర్థిక స్థితిని బలోపేతం చేసుకోవాలి. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, రుణ సదుపాయాలు, శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటే గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుంది, అని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. రాష్ట్రంలో మొదటిసారిగా రావులపాలెం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఐపీఓ ఏర్పాటు చేసి, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై మరింత అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహిస్తాం అని ఆయన చెప్పారు. ఎంఎస్ఎమ్ఈ, పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎమ్ఈ వంటి పథకాల ద్వారా ప్రభుత్వం పారిశ్రామిక రంగానికి అవసరమైన అన్ని రకాల సహకారం అందిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అండర్ - 19 జాతీయ క్రికెట్ జట్టులో పాలకొల్లు కుర్రోడు



పాలకొల్లు (చైతన్యరథం): పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లుకు చెందిన షేక్ సమీరుద్దీన్ అండర్ -19 జాతీయ క్రికెట్ జట్టుకు ఎంపికయ్యాడు. వచ్చేనెల 5 వ తేదీ నుంచి హరియాణాలో నిర్వహించనున్న స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పోటీల్లో రాష్ట్రం తరపున సమీరుద్దీన్ ప్రాతినిధ్యం వహించనున్నాడు. గడిచిన మూడేళ్లలో పశ్చిమగోదావరి జిల్లా అండర్ -17 కెప్టెన్ గాను, ఈ ఏడాది అండర్ -19 జిల్లా జట్టుకు కెప్టెన్ గాను సమీరుద్దీన్ వ్యవహరిస్తున్నాడు. అండర్ 17 ప్లేయర్గా గతంలో బీహార్ తదితర రాష్ట్రాల్లో ఆడిన అనుభవం సమీరుద్దీన్కు ఉంది. పాలకొల్లు బ్రాడిపేట ఐదో వీధికి చెందిన సమీరుద్దీన్ జాతీయస్థాయి పోటీలకు ఎంపికవ్వడంతో ఆ ప్రాంతంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

## నో పోలీస్... నో పార్టీ... ఓన్లీ పబ్లిక్ అంటున్న ఎమ్మెల్యే



పెనమలూరు (చైతన్యరథం): ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పెనమలూరు నియోజకవర్గంలో ఒంటరిగా పర్యటన చేపట్టారు. సమస్యలను ఒక్కరోజులో పరిష్కరించలేనని.. తనకున్న సమయంలో పరిష్కారం చూపుతానని ఎమ్మెల్యే చెబుతున్నారు. నో పోలీస్ .... నో పార్టీ.... ఓన్లీ పబ్లిక్ అంటూ ఎమ్మెల్యే ఒక్కరే పర్యటన సాగించారు. కంకిపాడులో బుల్లెట్పై పర్యటించిన ఎమ్మెల్యే.. ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ఈ క్రమంలో గ్రామంలో ప్రధానంగా రోడ్, డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలని బోడె ప్రసాద్కు ప్రజలు విజ్ఞప్తి చేశారు. అలాగే గత ప్రభుత్వం పెన్షన్ ఆపేసిందంటూ ఒకరిద్దరు ఫిర్యాదు చేశారు. ప్రజల సమస్యలు విన్న బోడె ప్రసాద్... అన్ని సమస్యలు ఒక్కసారి పరిష్కరించటం సాధ్యం కాదని స్పష్టం చేశారు. తనకు ఉన్న సమయంలో సమస్యలు అన్నీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికే మండల కేంద్రమైన కంకిపాడులో రూ. 2 కోట్లతో అభివృద్ధి చేశామని తెలిపారు. ప్రధాన రహదారికి ఇరువైపుల డ్రైన్ నిర్మాణంతో పాటు ప్రణాళిక బద్ధంగా గ్రామాభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చామని తెలిపారు. పలువురు స్థానికులు తనతో మాట్లాడారని... ఎమ్మెల్యే రావడం తమకు ఆనందంగా ఉందన్నారని తెలిపారు. గత ఐదేళ్లు వైసీపీ ఏమీ చేయలేదని తమను మోసం చేసిందని వాపోయారని పేర్కొన్నారు.

## సచివాలయ వ్యవస్థ జవాబుదారీగా ఉండాలి : ఎమ్మెల్యే నసీర్

● సమయపాలన క్రమశిక్షణ కచ్చితంగా పాటించాలి



గుంటూరు (చైతన్యరథం): సచివాలయ వ్యవస్థ ప్రజలకు జవాబుదారీగా ఉండాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. గురువారం స్థానిక జాకీర్ హుస్సేన్ నగర్లోని 9వ సచివాలయాన్ని ఎమ్మెల్యే నసీర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. అటెండెన్స్ రిజిస్టర్, వివిధ సెక్రటరీల రిజిస్టర్ల నిర్వహణ పరిశీలించారు. ఎంత మంది సెలవుల్లో ఉన్నారనే అంశాలపై ఆరా తీశారు. అనంతరం సచివాలయానికి వచ్చిన ప్రజలతో మాట్లాడారు. ఒకరు పింఛన్ మంజూరు కోసం దరఖాస్తు చేసుకోవడానికి వచ్చానని తెలపడంతో సంబంధిత సెక్రటరీని పిలిచి గ్రీవెన్స్ గురించి వివరాలు అడిగారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... క్రమశిక్షణ, సమయపాలన కచ్చితంగా ఉండాలని స్పష్టం చేశారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే సహించబోమని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు చేపట్టిందని తెలిపారు. ప్రజలకు సరైన సమాధానం చెబుతూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. సంక్షేమ పథకాలను ప్రజలకు సక్రమంగా చేరాలంటే సచివాలయం సిబ్బంది వారధిగా ఉండాలని చెప్పారు. గత ప్రభుత్వంలో సచివాలయ వ్యవస్థ గందరగోళంగా ఉందని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ వ్యవస్థ ద్వారా మెరుగైన సేవలందించేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.

## పేదవాడి కుటుంబానికి శాపంగా మారిన వైసీపీ నాయకుల నిర్లక్ష్యం

●టీడీపీ సానుభూతిపరుడనే నెపంతో ప్రమాద భీమా నిలిపివేత

●బాధిత కుంటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే చింతమనేని

●మూడేళ్ల నిరీక్షణ అనంతరం దక్కిన ఆర్థిక సాయం



దెందులూరు (చైతన్యరథం): 2022 సంవత్సరంలో పెదవేగి మండలం జానంపేట గ్రామానికి చెందిన కర్రి బాబ్జి ప్రమాదవశాత్తు పాముకాటుకు గురై మరణించారు. అయితే నిత్యం కూలి పనులు చేసుకుని జీవించే బాబ్జి ప్రమాదవశాత్తు మరణించడంతో ఆయన కుటుంబం ఎన్నో అవస్థలు ఎదుర్కొంది. అయితే మృతుడికి వైయస్సార్ భీమా నమోదయి ఉండటంతో భీమా సొమ్మును అందించేలా చర్యలు తీసుకోవాలంటూ మృతుడి కుటుంబసభ్యులు అప్పటి దెందులూరు వైసీపీ ఎమ్మెల్యే కోఠారు అబ్బయ్య చౌదరి సహా పలువురు వైసిపి నాయకులను వేడుకున్నారు. అయితే మృతుడు తెలుగుదేశంపార్టీ సానుభూతిపరుడనే నెపంతో ఆనాటి వైసీపీ మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి సహా కొందరు వైసీపీ నాయకులు కాలయాపన చేసి నిర్లక్ష్యంగా ప్రవర్తించి పేద కుటుంబానికి చెందిన కర్రి బాబ్జికి భీమా సొమ్ము రాకుండా అడ్డుకున్నారు. అయితే ప్రమాదవశాత్తు ఒక పేద ఇంటి పెద్దదిక్కు మరణిస్తే ఆ కుటుంబాన్ని అవస్థలు పెట్టడానికి కూడా రాజకీయాన్ని ఉపయోగించుకున్న వైసీపీ నాయకుల తీరును అప్పట్లోనే ఎంతోమంది తీవ్రంగా విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కోర్టులో న్యాయ పోరాటం జరిగేలా చర్యలు చేపట్టారు. ఎన్నో రకాలుగా కారణాలు చూపించి భీమా సొమ్ము చెల్లించకుండా తప్పించుకోవాలని చూసిన కార్పొరేట్ కంపెనీలతో సైతం తమ తరపు న్యాయవాదుల ద్వారా కోర్టులో సమర్ధవంతమైన వాదనలు వినిపించేలా చేసి ఎట్టకేలకు ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ బాధ్యత వహించి మృతుడి మరణానికి బీమా సొమ్మును కుటుంబ సభ్యులకు చెల్లించేలా వినియోగదారుల ఫోరం తీర్పును వెల్లడించింది. ఈ నేపథ్యంలో వినియోగదారుల ఫోరం ఆదేశాలతో ఓరియంటల్ సంస్థ నుంచి అందిన భీమా సొమ్ము అయిదు లక్షల పదివేల రూపాయలను దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ చేతుల మీదుగా బాధ్యత కుటుంబ సభ్యులకు గురువారం ఉదయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా తమ తరపున అన్ని విధాల అండగా నిలిచి న్యాయం చేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌కి బాధ్యత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న నియోజకవర్గంలోని పలువురు బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అందజేశారు.

## శాంతిభద్రతల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

●మెట్ట ప్రాంత సమస్యలపై నూతన డీఎస్పీతో చర్చించిన దాసరి శేషు




జంగారెడ్డిగూడెం (చైతన్యరథం): ఇటీవల జంగారెడ్డిగూడెం డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన సుస్మిత రామనాథన్ ఐపీఎస్‌ను వారి కార్యాలయంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యాం చంద్రశేషు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా వారితో శేషు మాట్లాడుతూ మెట్టప్రాంతంలో గత ప్రభుత్వ నిర్వాకం వలన కొన్ని సమస్యలు ఇంకా అక్కడక్కడ ఉన్నాయని, వాటిలో ముఖ్యంగా గంజా, దొంగ నోట్లు, బహిరంగ మద్యపానం, చైన్ స్నాచింగ్ వంటి వాటిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వారు కోరారు. ఖచ్చితంగా శాంతి భద్రతల విషయంలో ఎలాంటి రాజీ ఉండదు అని వారు అన్నారు అని శేషు తెలిపారు. డిఎస్పీకి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో శ్రీనివాసరావు సొసైటీ అధ్యక్షుడు గంధం గోపాలకృష్ణ, మండల తెలుగురైతు అధ్యక్షులు ఎలికే ప్రసాద్, తాళ్లూరి వెంకటేశ్వరరావు, పులపాకుల ప్రసాద్, కొప్పుల రాంబాబు, స్వామి, పంబి సత్యనారాయణ, బల్లె సత్యనారాయణ, బెల్లపు సత్యనారాయణ, గూడపాటి రఘు తదితరులు ఉన్నారు.

## నేడు పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం

విజయవాడ ((చైతన్యరథం): ద్రోణి ప్రభావంతో నేడు ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. కోనసీమ, పశ్చిమ గోదావరి, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ప్రస్తుతం నైరుతి బంగాళాఖాతం నుండి ఉత్తర కేరళ వరకు తమిళనాడు మీదుగా ద్రోణి కొనసాగుతోందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని కోరారు.

# గుంటూరులో రూ.3.26 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

● అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): లోతట్టు ప్రాంతాల అభివృద్ధికి సీఎం చంద్రబాబు హామీ మేరకు చర్యలు వేగవంతం చేయాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే గళ్ళా మాధవి వ్యాఖ్యానించారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో రూ.3 కోట్లు 16 లక్షల 27 వేల రూపాయల విలువైన వివిధ అభివృద్ధి పనులకు గురువారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి, మేయర్ కోవెలమూడి రవీంద్ర శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... గుంటూరు శ్రీనివాసరావుపేట వంటి లోతట్టు ప్రాంతాల్లో వర్షాకాలం సమయంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నికల ప్రచార సమయంలో ఈ ప్రాంతంలో రోడ్లు, డ్రైన్లు మెరుగుపరచాలని ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా మేము కృషి చేస్తున్నాం. స్థానిక ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన నిధులు మంజూరు చేయించటం జరిగింది. అయితే కొన్ని కారణాల వల్ల కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో పనులు ఆలస్యమయ్యాయి. గుంటూరు నగరాభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, డ్రైనేజ్ వ్యవస్థ సుస్థిరత, రోడ్ల సదుపాయాల పెంపు వంటి అంశాలపై ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ ప్రాంత ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు కలిసి పని చేస్తున్నారు" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 19,20,21,24 డివిజన్ల నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పరదాల వీరుడ్ని పొగడతరమా..? నానీ...!

●ప్రజాధరణ కోల్పోయిన నాయకుడి కోసం ప్రగల్భాలెందుకు..? : వీరంకి



విజయవాడ (చైతన్యరథం): ప్రజావిశ్వాసాన్ని, ప్రజాదరణను కోల్పోయి కేవలం 11 సీట్లకే పరిమితమైన మాజీ సీఎం, వైకాపా అధినేత వైఎస్ జగన్ ప్రాపకం కోసం ప్రగల్భాలు పలకడం ఎందుకు..? అధికారంలో ఉండగా ఎక్కడికి వెళ్లాలన్నా పరదాలమాటున ప్రయాణించిన మీ నాయకుడిపై పొగడ్తలు అంత అవసరమా అని మాజీ మంత్రి పేర్ని నానిపై రాష్ట్ర గౌడ కార్పొరేషన్ వీరంకి వెంకట గురుమూర్తి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సీఎం చంద్రబాబు, లోకేష్ పై నోరు పారేసుకుంటున్న నాని నోరు అదుపులో పెట్టుకోవాలన్నారు. తాజాగా నాని చేసిన వ్యాఖ్యలపై గురుమూర్తి గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. యువగళం పేరుతో లోకేష్ చేసిన యాత్రలపై నాని చేసిన వ్యాఖ్యలకు గురుమూర్తి స్పందించారు. మీ ప్రభుత్వ హయాంలో డీఎస్సీ ద్వారా ఒక ఉద్యోగం కూడా ఇవ్వలేదని, విద్యాశాఖ, మానవవనరుల శాఖ మంత్రిగా యువగళంలో ఇచ్చిన హామీ మేరకు 16వేలకు పైబడి ఉపాధ్యాయ పోస్టులు డీఎస్సీ ద్వారా భర్తీ చేసిన సంగతి గుర్తులేదా అని ప్రశ్నించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, మంత్రి లోకేష్ల కేంద్ర ప్రభుత్వ సాయంతో ప్రపంచంలోనే అతిపెద్ద సంస్థ అయిన గూగుల్ డేటా సెంటర్ను విశాఖపట్నం తీసుకువచ్చి యావత్ ప్రపంచమే నివ్వెరపోయేలా చేశారన్నారు. 1.33 లక్షల కోట్ల భారీ పెట్టుబడులతో గూగుల్ సెంటర్ పనిచేయనుందని, ఈ సంస్థ ద్వారా యువతకు రెండు లక్షల ఉద్యోగాలు వస్తాయని, ఈ విషయాన్ని ఎంతోమంది నిపుణులు సైతం చెబుతూ గూగుల్ రాకపై ప్రశంసలు కురిపిస్తుంటే... మీరు మాత్రం కడుపుమంటతో అసత్య ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. తుఫాను వచ్చిన 9 రోజులకు వచ్చి పంటలను పరిశీలించి మొసలి కన్నీరు కార్చిన మీ నాయకుడి గురించి ఎవరికి తెలియదు నానీ అంటూ నిలదీశారు. అక్రమార్జనే లక్ష్యం.. నకిలీ మద్యం తయారు చేయించి 30 వేలాది మంది మృత్యువాతపడడానికి, లక్షలాదిమందికి కిడ్నీ లివర్ పక్షవాతాలు రావడానికి కారకుడైన మీ నాయకుడి గురించి గొప్పలు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అమాయకుడ్ని చంపేసి శవాన్ని డోర్ డెలివరి చేసిన ప్రజాప్రతినిధిని మీ నాయకుడు వెనకేసుకొచ్చిన సంగతి మర్చిపోతే ఎలా నానీ..? వైకాపా ప్రభుత్వ హయాంలో అన్యాయంగా అమర్నాథ్ గౌడ్ను చంపేస్తే నోరు మెదపని మీ నాయకుడి బాగోతం.. బీసీలపట్ల ఉన్న కపట ప్రేమ ఏపాటిదో మీకు తెలియదా మాజీ మంత్రిగారూ...? మల్లాది విష్ణుకు చెందిన బార్ లో కల్తీ మద్యం తాగి పలువురు చనిపోయినప్పుడు మీ పరదాల రాజుకు ప్రాణాలు విలువ తెలియలేదా..? అంటూ పేర్ని నానిపై గురుమూర్తి సెటైర్లు వేశారు. ఎవరిపాలనలో ప్రజలకు మంచి జరుగుతుందో తెలుసుకుని, వాస్తవాలు మాట్లాడాలని, పనిలేక.. పసలేని ఆరోపణలు చేసి మీ పరువును మరింత దిగాజ్చుకోవద్దని అన్నారు. తండ్రి చనిపోతే ముఖ్యమంత్రి పదవి కోసం సంతకాలు సేకరించిన మహానుభావుడు,బాబాయిని చంపేసి, తల్లిని చెల్లెళ్ళను గెంటేసిన వ్యక్తిని ఆదర్శంగా తీసుకోవాలా నాని అని రాష్ట్ర గౌడ కార్పొరేషన్ వీరంకి వెంకట గురుమూర్తి ఎద్దేవా చేశారు.

# చైతన్యానికి ప్రతీక కార్తీక మాసం : ఏపీటీఎస్ చైర్మన్ మన్నవ



గుంటూరు (చైతన్యరథం): ఎన్టీఆర్ స్టేడియంలో ఈటీవీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన కార్తీక దీపోత్సవం కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహన కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన భక్తులతో కలిసి దీపారాధనలో పాల్గొని ప్రజలకు కార్తీక దీపోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మన్నవ మోహన కృష్ణ మాట్లాడుతూ... కార్తీక మాసం అనేది ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీక. ఈ మాసంలో స్నాన, దాన, దీపారాధనలకు అత్యంత ప్రాధాన్యం ఉంది. దీపాన్ని వెలిగించడం అంటే మన అంతరంగంలోని అజ్ఞానాంధకారాన్ని తొలగించి, జ్ఞానదీపాన్ని వెలిగించడం. కుటుంబ సమేతంగా దేవారాధన చేయడం ద్వారా సత్సంకల్పాలు బలపడతాయి. కార్తీక మాసం మన సంస్కృతిని, భక్తిని, సత్సంప్రదాయాలను నిలబెట్టే పవిత్ర కాలం, అని అన్నారు. ఈటీవీ ఛానల్ మరియు వ్యవస్థాపకులు రామోజీరావు సేవలను ప్రశంసించారు. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు, ఆధ్యాత్మికతను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఈటీవీ ఛానల్ అగ్రగామిగా నిలుస్తోంది. ప్రతి సంవత్సరం కార్తీక దీపోత్సవం వంటి పుణ్యకార్యక్రమాలను విశేషంగా నిర్వహిస్తూ భక్తి ప్రసారాల్లో కొత్త ప్రమాణాలను నెలకొల్పింది. మీడియా రంగంలోనే కాదు, సమాజ నిర్మాణంలోనూ రామోజీరావు సేవలు అపారమైనవి అని... ఆయన స్ఫూర్తి నేటి తరాలకూ ఆదర్శమన్నారు.

# రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి... శ్రీవారిని ప్రార్థించిన ఎమ్మెల్యే యార్లగడ్డ

గన్నవరం (చైతన్యరథం): కూటమి పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉండేందుకు తోడుగా వుండాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ కలియుగ దైవం వేంకటేశ్వరస్వామిని వేడుకున్నారు. గురువారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో యార్లగడ్డ కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కూటమి పాలనలో అభివృద్ధికి ఆటంకాలు కలుగకుండా చూడాలని వెంకన్న స్వామిని కోరుకున్నట్లు యార్లగడ్డ తెలిపారు. గన్నవరం అభివృద్ధికి తోడుగా ఉండాలని, రాష్ట్రంలో శరవేగంగా సాగుతున్న పరిశ్రమల ఏర్పాటుకు స్వామివారు అండగా ఉండాలని వేడుకున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో పాడిపంటలు సంవృద్ధిగా పండి రైతులందరూ సుఖసంతోషాలతో ఉండేలా చూడాలని స్వామికి మొక్కుకున్నట్లు యార్లగడ్డ తెలిపారు.



# స్ఫూర్తినిచ్చిన నాయకుడు మండవ జానకి రామయ్య : దేవినేని ఉమా

విజయవాడ (చైతన్యరథం): విజయ డెయిరీ చైర్మన్‌గా సుదీర్ఘకాలం పనిచేసి ఆ సంస్థను అత్యున్నత స్థాయిలో నిలబెట్టిన ఘనత మండవ జానకి రామయ్యదని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన ఉమ గొల్లపూడి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఆయన మృతి కృష్ణాజిల్లాకే కాకుండా యావత్ పాడి పరిశ్రమ రైతాంగానికి తీరని లోటని వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతు సంక్షేమం కోసం చేసిన కృషి మరువలేనిదని.. తన స్వగ్రామం మొవ్వలో కళాశాలలు, పాఠశాలల నిర్మాణానికి తన సొంత నిధులు వెచ్చించి గ్రామ విద్యా, అభివృద్ధిలో చెరగని ముద్రవేశారని కొనియాడారు. ఎన్టీఆర్, చంద్రబాబులతో ఆయనకున్న అనుబంధాన్ని గుర్తు చేశారు. విజయ డెయిరీని సంక్షోభం నుండి గట్టెక్కించి 1000 కోట్ల టర్నోవర్‌కు చేర్చి దాని అభివృద్ధి మరియు విస్తరణలో కీలక పాత్ర పోషించారని పాడి రైతులకు మెరుగైన ధరలు, సౌకర్యాలు కల్పించడంలో ఆయన కృషి గణనీయమైనదని అన్నారు.

# కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం : కాగిత కృష్ణ ప్రసాద్

పెడన (చైతన్యరథం): నియోజకవర్గం గూడూరు మండలం ఆకుమర్రు గ్రామంలో బొల్లా రామ్మోహనరావు కుటుంబానికి టీడీపీ ప్రమాద బీమా ఐదు లక్షల చెక్కును నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ గురువారం అందజేశారు. ఇటీవల యాక్సిడెంట్లో మరణించిన బొల్లా రామ్మోహన రావు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడు మరియు క్రియాశీలక సభ్యత్వం ఉండడంతో ఇన్సూరెన్స్ (5,00,000)ఐదు లక్షల రూపాయల చెక్కును పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆకుమర్రు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా తెలుగుదేశం పార్టీకి మరియు ప్రజలకు రామ్మోహనరావు బొల్లా ఎంతో సేవ చేశారు. కష్టకాలంలో పార్టీ వెన్నంటే నడిచారు. అలాంటి వారి అకాల మరణం టీడీపీ కుటుంబానికి తీరని లోటు అన్నారు. మీ కుటుంబం ఆత్మస్థైర్యంతో నిలబడేందుకు ఈ అమౌంట్ ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాం మీ కుటుంబానికి అన్నివేళలా తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతన స్వామి, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు గోపి నాగబాబు, మాజీ ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు,బొల్లా రాజేష్, గంజాల కృష్ణమోహన్, మురల హరి తదితరులు పాల్గొన్నారు.



# లిక్కర్ కేసులో అరెస్టైన జోగి రమేష్ కులం కార్డు వాడుకోవటం సిగ్గుచేటు

●ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు మండిపాటు



విజయవాడ (చైతన్యరథం): లిక్కర్ కేసులో అరెస్టు అయిన వైసీపీ నాయకుడు జోగి రమేష్ కులం కార్డు వాడుకోవటం సిగ్గుచేటు అని ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు మండిపడ్డారు. గురువారం అవనిగడ్డలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నాసిరకం మద్యంతో అనేకమంది ప్రాణాలు పోయాయన్నారు. ఆధారాలతో దొరికిన జోగి రమేష్ కులాన్ని వాడుకునే ప్రయత్నం హేయమన్నారు. గౌడకులంలో ఎంతోమంది ఉన్నత స్థాయి నాయకులున్నా వారెప్పుడూ కులం కార్డు వాడుకోలేదని, ఉన్నత భావాలతో జీవించారన్నారు. గత ప్రభుత్వంలో అధికారం అడ్డుపెట్టుకొని విర్రవీగిన జోగి రమేష్ ఇప్పుడు కులం పేరు తీసుకురావటం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ అద్దంకి నారాయణరావు, సీనియర్ నాయకులు బండే రాఘవ, పీఏసీఎస్ అధ్యక్షులు బళ్ళ ప్రసాద్, మాజీ సర్పంచ్ చెన్ను గాంధీ, డైరెక్టర్ పుప్పాల యేసు, బళ్ళ శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

# మా రెవెన్యూ డివిజన్లను యథాతథంగా కొనసాగించండి



- రెవెన్యూ మంత్రి, కమిషనర్, ఇరు జిల్లాల కలెక్టర్లకు లేఖలు
- నియోజకవర్గ పరిస్థితులను వివరిస్తూ లేఖ రాసిన ఎమ్మెల్యే సునీత

రాప్తాడు (చైతన్యరథం): నియోజకవర్గ పరిధిలోని రెండు రెవెన్యూ డివిజన్లను యథాతథంగా కొనసాగించాలని ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్ల ఏర్పాటు, ఒక నియోజకవర్గంలోని మండలాలు ఒకే రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉండాలన్న దానిపై మంత్రివర్గ ఉపసంఘం, రెవెన్యూ శాఖలు యోచిస్తున్న తరుణంలో ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాప్తాడు నియోజకవర్గంలో ఉన్న మండలాల పరిస్థితుల గురించి వివరిస్తూ రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, సీసీఎల్ఏ కమిషనర్ జయలక్ష్మి, అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌కు లేఖలు రాశారు. రాప్తాడు నియోజకవర్గం భౌగోళికంగా చాలా భిన్నమైన పరిస్థితిలో ఏర్పడిందని.. ఇక్కడ మొత్తం 6 మండలాలు ఉండగా, జిల్లాల విభజన సమయంలో 3 మండలాలు అనంతపురం జిల్లాలో.. మరో 3 మండలాలు శ్రీ సత్యసాయి జిల్లాలో చేర్చారన్నారు. ఈ క్రమంలో 3 మండలాలు అనంతపురం రెవెన్యూ డివిజన్ పరిధిలో, మరో 3 మండలాలు ధర్మవరం రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్నాయని వివరించారు. అనగా రాప్తాడు, ఆత్మకూరు, అనంతపురం రూరల్ మండలాలు అనంతపురం జిల్లాలోని అనంతపురం రెవెన్యూ డివిజన్‌లో ఉండగా, రామగిరి, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాలు శ్రీ సత్యసాయి జిల్లాలోని ధర్మవరం రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉంటాయన్నారు. భౌగోళికంగా, ప్రజల అవసరాలు, పరిపాలన సౌలభ్యపరంగా ఇది అందరికి అనుకూలంగా ఉంది. ప్రస్తుతం ప్రభుత్వం ఒక నియోజకవర్గమంతా.. ఒకే రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉండాలనే నిర్ణయం తీసుకుంటోందని.. అందుకే తమ విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకోవాలన్నారు. రాప్తాడు నియోజకవర్గంలోని అన్ని మండలాలను ఒక రెవెన్యూ డివిజన్ పరిధిలోకి తీసుకొస్తే చాలా ఇబ్బందులు తలెత్తుతాయని.. ఉదాహరణకు అనంతపురం రెవెన్యూ డివిజన్ పరిధిలోగల ఆత్మకూరు మండలంలోని కొన్ని గ్రామాల నుంచి వయా అనంతపురం మీదుగా శ్రీ సత్య సాయి జిల్లా పరిధిలోని ధర్మవరం రెవెన్యూ డివిజన్ కార్యాలయానికి వెళ్లాలంటే సుమారు 80 కిలోమీటర్లు వెళ్లాల్సి ఉంటుందన్నారు. అలాగే ధర్మవరం రెవెన్యూ డివిజన్ పరిధిలోగల రామగిరి మండలంలోని గరిమేకలపల్లి తదితర గ్రామాలు మరియు చెన్నేకొత్తపల్లి మండలంలోని బ్రాహ్మణపల్లి, గంగినేపల్లి తదితర గ్రామాల నుంచి వయా ధర్మవరం మీదుగా అనంతపురం ఆర్డీవో కార్యాలయానికి రావాలంటే సుమారు 80 నుంచి 85 కిలోమీటర్లు వెళ్లాల్సి ఉంటుందన్నారు. రైతులు, ప్రజలు, విద్యార్థుల సౌకర్యం కోసం, అలాగే పరిపాలన సౌలభ్యం కోసం శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోని కనగానపల్లి రామగిరి చెన్నేకొత్తపల్లి మండలాలను ప్రస్తుతం ఉన్న విధంగా ధర్మవరం రెవెన్యూ డివిజన్లోనే కొనసాగించాలని అలాగే అనంతపురం జిల్లా పరిధిలోని ఆత్మకూరు, అనంతపురం రూరల్, రాప్తాడు మండలాలను ప్రస్తుతం ఉన్న విధంగా అనంతపురం రెవెన్యూ డివిజన్ పరిధిలోనే కొనసాగించాలని ఎమ్మెల్యే సునీత కోరారు.

## రైతులకు ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు విరివిగా ప్రచారం చేయండి

- అధికారులకు సూచించిన ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి



పుట్టపర్తి (చైతన్యరథం): మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సర్వసభ్య సమావేశానికి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి హాజరయ్యారు. గ్రామాల్లో ప్రభుత్వ అధికారులు క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లి ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి సాధించి వాటికి పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే సూచించారు. రైతులకు ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు విరివిగా ప్రచారం చేయాలని అధికారులకు సూచించారు. నియోజకవర్గంలో చాలామంది రైతులు పంటలు పండించి వాటికి మార్కెట్ సౌకర్యం లేక తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వారికి మార్కెటింగ్, వ్యవసాయ, ఉద్యానవన, పట్టు పరిశ్రమ, వెటర్నరీ, గ్రామీణ అభివృద్ధి వెలుగు అధికారులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేసి ఫార్మర్ కమ్యూనిటీ గ్రూప్ ద్వారా పంట ఉత్పత్తులు అమ్మకాలు కొనసాగించే విధానానికి శ్రీకారం చుట్టాలని తెలిపారు.

# డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు

కనిగిరి (చైతన్యరథం): డ్రైనేజీల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించటమే లక్ష్యంగా చర్యలు చేపట్టినట్లు మున్సిపల్ చైర్మన్ గఫార్ అన్నారు. పట్టణంలోని 2, 5, 11వ వార్డులలో ప్రధాన డ్రైనేజీ కాల్వలు నిర్మాణ పనులకు బుధవారం చైర్మన్ గఫార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి సహకారంతో ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కల్వర్ట్, డ్రైనేజీలు, సిమెంటు రోడ్లు పనులను చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా ప్రతి ఇంటికి కుళాయి నిర్మాణ పనులను కూడా త్వరలోనే ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఇంటింటికీ కుళాయిల ఏర్పాటుతో మంచి నీటి సమస్యలు తీరనున్నాయన్నారు. నిర్మాణ పనులను పొందిన కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలను పాటించి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పీ కృష్ణమోహన్‌రెడ్డి, ఏఈ కోటేశ్వరరావు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఫిరోజ్, సద్గురు తదితరులు పాల్గొన్నారు.



## నారా లోకేష్ పర్యటనను విజయవంతం చేయండి... కార్యకర్తలకు పిలుపు



కళ్యాణదుర్గం (చైతన్యరథం): మంత్రి నారాలోకేశ పర్యటనను జయప్రదం చేయాలని టీడీపీ నాయకుడు ధర్మతేజ.. కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులను కోరారు. శెట్టూరు, బ్రహ్మసముద్రం మండలాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. మంత్రి లోకేశ శుక్ర, శనివారాల్లో కళ్యాణదుర్గంలో పర్యటిస్తారని, ప్రజలందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. శు క్రవారం నాయకులు, కార్యకర్తలతో మంత్రి సమావేశం, శనివారం కనకదాసు విగ్రహవిష్కరణ కార్యక్రమాలకు భారీగా తరలిరావాలని కోరారు. అనంతరం ఆయన మంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు.

# పసుపు జెండా అంటే కార్యకర్తలకు ఒక ఎమోషన్

- టీడీపీకే బలమైన కార్యకర్తలు ఉన్నారు : నారా లోకేష్
- కావలిలో మాలేపాటి కుటుంబ సభ్యుల పరామర్శ
- సుబ్బానాయుడు, భానుచందర్‌లకు నివాళులు



కావలి (చైతన్యరథం): నియోజకవర్గం దగదర్తిలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర ఆగ్రోస్ కార్పొరేషన్ ఛైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు, ఆయన సోదరుని కుమారుడు భానుచందర్ చిత్రపటాలకు పూలదండ వేసి మంత్రి నారా లోకేష్ నివాళులు అర్పించారు. సుబ్బానాయుడు నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. "దేశంలో అనేక ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి. కానీ కేవలం ఒక్క తెలుగుదేశం పార్టీకే బలమైన కార్యకర్తలు ఉన్నారు. ఆ పసుపు జెండా చూస్తేనే తెలుగుదేశం కార్యకర్తలకు ఒక ఎమోషన్. మొన్నటి మహానాడులో కూడా కార్యకర్తే మా అధినేత అని ప్రకటించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ. నాడు, నేడూ, ఎప్పుడూ కార్యకర్తలకు అండగా నిలబడేది తెలుగుదేశంపార్టీ. 2014లో కార్యకర్తల కోసం ప్రత్యేకంగా సంక్షేమ నిధి ఏర్పాటుచేశాం. ఇప్పటికే కార్యకర్తల సంక్షేమం కోసం రూ.135 కోట్లు ఖర్చుచేయడం జరిగింది. అంతేకాకుండా గతంలో ఫ్యాక్షన్ దాడుల్లో చనిపోయిన కార్యకర్తల పిల్లల కోసం హైదరాబాద్‌లో ఓ మోడల్ స్కూల్ ఏర్పాటుచేసి కార్పోరేట్ విద్య అందిస్తున్నాం. అందులో చదువుకున్న వారు ప్రయోజకులుగా మారారు. నా యువగళం పాదయాత్రలో కూడా కళ్లారా చూశా. ఆనాడు ప్రభాకర్ అన్నను వారి పిల్లల ముందే నరికి చంపితే.. పిల్లలను పార్టీ చదివించింది. వారు డెలాయిట్‌లో, యాక్సెంచర్ కంపెనీల్లో పనిచేసే పరిస్థితి.

**క్రమశిక్షణ, పట్టుదలకు మారుపేరు మాలేపాటి సుబ్బానాయుడు**

సుబ్బానాయుడు అన్న ఈ రోజు మన మధ్య లేరు. మనం ఆయన్ను కోల్పోయాం. క్రమశిక్షణ, పట్టుదలకు మారుపేరు సుబ్బానాయుడు. నేను ప్రత్యక్ష రాజకీయాల్లోకి 2013లో వచ్చాను. సుబ్బానాయుడు నాకు దగ్గరగా ఉండేవారు. ఆయనతో నాకు ప్రత్యేక అనుబంధం ఉంది. ఎప్పుడూ నవ్వుతూ మాట్లాడుకునే వాళ్లం. మొన్న కేబినెట్ మీటింగ్‌లో ఉన్నప్పుడు సుబ్బానాయుడు అన్నకు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిందని, ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారని సమాచారం తెలిసిన వెంటనే వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించాను. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు చెప్పాను. ఆయన్ను కోల్పోవడం చాలా బాధాకరం. అది చూసి భానుని కూడా తెలుగుదేశం పార్టీ కోల్పోవడం చాలా బాధాకరం. రాష్ట్రంలో, నియోజకవర్గంలో బలమైన నాయకుడిని కోల్పోయాం. మండల పార్టీ అధ్యక్షుడిగా, పార్టీ ఉపాధ్యక్షుడిగా, ఆగ్రోస్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా పార్టీకి, ప్రజలకు అనేక సేవలు అందించారు. 2019 నుంచి 2024 వరకు ఇనాటి పాలకులపై పెద్దఎత్తున పోరాటం చేశారు. అందులో నన్ను కూడా భాగస్వామిగా చేశారు. దారి విషయంలో ఆనాడు టీడీపీ కార్యకర్త కరుణాకర్ కుటుంబాన్ని వైసీపీ నేతలు వేధింపులకు గురిచేసినప్పుడు ఆయన ఆత్మహత్య చేసుకున్నారు. ఆనాడు సుబ్బానాయుడు నాయకత్వంలో మేమందరం ఆ కుటుంబానికి అండగా నిలిచాం. ఎవరి దగ్గర భూమి పత్రాలు తాకట్టుపెట్టించారో దానిని సుబ్బానాయుడు సొంత నిధులతో విడిపించారు. తర్వాత చంద్రబాబునాయుడు నియోజకవర్గానికి ఎప్పుడు వచ్చినా, ఏ కార్యక్రమం చేసినా పెద్దఎత్తున జయప్రదం చేసేందుకు ఒక ఇంఛార్జ్‌గా ఆయన చాలా కష్టపడ్డారు. నేను యువగళం పాదయాత్రలో నియోజకవర్గానికి వచ్చినప్పుడు నాతో ఐదు రోజులు.. మూడు పూటలా నాతోనే ఉన్నారు. నియోజకవర్గ, జిల్లా సమస్యలపై మేం చర్చించాం. జిల్లాలో ఎక్కడ పాదయాత్ర చేసినా నాతో కలిసి నడిచారు. పది రోజులకు ఒకసారి వచ్చి పాదయాత్ర ఎలా జరుగుతుందని అడిగి తెలుసుకునేవారు.

**సుబ్బానాయుడు కుటుంబానికి అండగా నిలిచి రాజకీయంగా పైకి తీసుకువస్తాం**

ఇది మాకో పరీక్ష, కుటుంబానికో పరీక్ష. మాకు దేవుడు జయించే శక్తి ఇచ్చాడు. సుబ్బానాయుడు కుటుంబానికి అండగా నిలబడటమే కాదు.. కుటుంబాన్ని రాజకీయంగా పైకి తీసుకువచ్చే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుంది. జాతీయ ప్రధాన కార్యదర్శిగా నా బాధ్యతలు నిర్వర్తిస్తా. కొంతమంది కావాలని దుష్ప్రచారం చేస్తున్నారు. కించపరిచే విధంగా పోస్టులు పెడుతున్నారు. అన్నీ గమనిస్తున్నాం. దీనివెనుక ఎవరున్నా కఠిన చర్యలు తీసుకుంటాం. కుటుంబం కష్టాల్లో ఉన్నప్పుడు అండగా నిలబడాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. కుటుంబానికి అండగా నిలబడతాం. రాజకీయంగా పైకి తీసుకువచ్చే బాధ్యత వ్యక్తిగతంగా తాను తీసుకుంటానని చెప్పారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, నెల్లూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, జిల్లా ఇంఛార్జ్ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, కాకర్ల సురేష్, నెలవల విజయశ్రీ, పాశం సునీల్ కుమార్, ఎమ్మెల్సీలు బీద రవిచంద్రయాదవ్, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, ఏపీ మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి ఛైర్మన్ పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు కావలి పర్యటనకు బయలుదేరిన మంత్రి నారా లోకేష్‌కు పార్టీ నాయకులు, కార్యకర్తలు అడుగడుగునా స్వాగతం పలికారు.

# బీహార్‌లో ముగిసిన తొలిదశ ఎన్నికలు

## ◆ 64.66 శాతం పోలింగ్ నమోదు

దేశమంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన బీహార్ ఎన్నికల్లో తొలి విడత పోలింగ్ పూర్తయింది. ఎప్పుడూ లేని విధంగా రికార్డు స్థాయిలో 64.66 శాతం పోలింగ్ నమోదైనట్టు అధికారులు వెల్లడించారు. బీహార్ రాష్ట్రంలోని మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు గానూ ఈ రోజు తొలి దశ పోలింగ్‌లో భాగంగా 121 స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. మిగిలిన అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 11వ తేదీన ఎన్నికలు జరుగుతాయి. నవంబర్ 14వ తేదీన కౌంటింగ్ ఉంటుంది. మొత్తం 18 జిల్లాల పరిధిలో 121 నియోజకవర్గాల్లో పోలింగ్ దాదాపు ప్రశాంతంగానే జరిగింది. ఈ 121 స్థానాల్లో 1,314 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. ఈ 1,314 మంది అభ్యర్థులలో 1,192 మంది పురుషులు కాగా.. 122 మంది మహిళలు ఉన్నారు. రాష్ట్రంలోని దాదాపు 3.75 కోట్ల మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 3,75,13,302 మంది ఓటర్లలో 1,98,35,325 మంది పురుషులు కాగా.. 1,76,77,219 మంది మహిళలు, 758 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు. బీహార్ తొలి దశ ఎన్నికల పోలింగ్‌పై ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో గురువారం రాత్రి ఓ పత్రికా ప్రకటన విడుదల చేసింది. బీహార్ చరిత్రలో ముందెన్నడూ లేని విధంగా తొలి దశలో పోలింగ్ శాతం నమోదు అయినట్లు తెలిపింది.


ఓటేసిన లాలూ కుటుంబం



## బీహార్ డిప్యూటీ సీఎంపై చెప్పులు, పేడతో దాడి

బీహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి దశ పోలింగ్ హింసాత్మకంగా మారింది. గురువారం ఉదయం 7 గంటలకు తొలి దశ పోలింగ్ ప్రారంభమైంది. పోలింగ్ సమయంలో బీహార్ డిప్యూటీ సీఎం, లఖిసరాయ్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి విజయ్‌కుమార్ సిన్హా కారుపై దాడి జరిగింది. లఖిసరాయ్ నియోజకవర్గంలో ఈ ఘటన చోటు చేసుకుంది. తన కాన్వాయ్‌పై ఆర్జేడీ కార్యకర్తలు దాడి చేశారని, ఆ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మళ్లీ ఆటవిక పాలన తప్పదని విజయ్‌కుమార్ సిన్హా హెచ్చరించారు. లఖిసరాయ్ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలను విజయ్ కుమార్ సందర్శిస్తున్న సమయంలో ఆయన కారును కొందరు వ్యక్తులు అడ్డుకునే యత్నం చేశారు. వాహనంపై చెప్పులు, పేడ విసరడంతో పాటు, ముర్దాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఇందుకు సంబంధించి వీడియో వైరల్‌గా మారింది. ఇది ఆర్జేడీ కార్యకర్తల పని అని, దీనిపై ఫిర్యాదు చేసినప్పటికీ స్థానిక యంత్రాంగం చర్యలు తీసుకోలేదని విజయ్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు, భద్రతా సిబ్బంది కాన్వాయ్‌ను సురక్షితంగా అక్కడి నుంచి పంపించారు. ఈ ఘటనపై ఎలక్షన్ కమిషన్ స్పందిస్తూ ఘటనపై చర్యలు తీసుకోవాలని డీజీపీని ఆదేశించింది.



## జాతీయ గీతం 'వందేమాతరానికి' 150 ఏళ్లు..

**- నేటి నుంచే ఉత్సవాలు**

జాతీయ గీతం 'వందేమాతరానికి' 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ప్రత్యేక ఉత్సవాలు నిర్వహించనుంది. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి ఇప్పటికీ జాతీయ గౌరవాన్ని, ఐక్యతను పెంపొందిస్తున్న వందేమాతర గీతం 150 సంవత్సరాల వేడుకలు 2025 నవంబర్ 7 నుంచి 2026 నవంబర్ 7 వరకు ఏడాది పొడవునా దేశవ్యాప్తంగా జరగనున్నాయి. 2025 నవంబర్ 7వ తేదీన ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో ప్రారంభోత్సవ వేడుకలు జరగనున్నాయి. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు.

**150 ఏళ్ల మహోన్నత చరిత్ర..**

బంకించంద్ర ఛటర్జీ రచించిన జాతీయ గేయం 'వందేమాతరం' 2025 నాటికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుంది. 1875 నవంబర్ 7వ తేదీన అక్షయ నవమి పర్వదినం సందర్భంగా దీనిని రచించినట్లు చెబుతారు. ఆయన నవల 'ఆనందమఠ్'లో మొదటగా ఈ గేయం వెలుగు చూసింది. ఈ నవల అప్పట్లో 'బంగదర్శన్' అనే సాహిత్య పత్రికలో ధారావాహికగా వెలువడింది. ఆ తర్వాత 1882లో ఒక ప్రత్యేక పుస్తకంగా వచ్చింది. భారత్ భారీ సామాజిక, సాంస్కృతిక, రాజకీయ మార్పులకు లోనవుతున్న కాలమది. జాతీయ గుర్తింపు భావన, వలస పాలనపై ప్రతిఘటన పెరుగుతున్న ఆ కాలంలో వందేమాతరం.. మాతృభూమిని బలం, శ్రేయస్సు, దైవత్వానికి ప్రతీకగా మార్చింది. జాతీయ సమైక్యత, ఆత్మగౌరవాన్ని పెంపొందించింది. తర్వాత కొద్ది కాలంలో ఇది దేశభక్తికి శాశ్వత చిహ్నంగా మారింది. 1950 జనవరి 24న రాజ్యాంగ సభ అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్.. వందేమాతరం స్వాతంత్ర్య పోరాటంలో చారిత్రక పాత్ర పోషించిందని ప్రకటిస్తూ, జాతీయ గీతం జనగణమనతో సమానంగా వందేమాతరానికి గౌరవం ఇచ్చారు.

## నేను ఓటేశా..నా కార్డులో నా ఫొటోనే ఉంది

**- నా పేరుతో బ్రెజిల్ మోడల్ ఫొటో తెలియదు - రాహుల్‌గాంధీ ప్రస్తావించిన పేరున్న మహిళ స్పందన**

హర్యానాలో భారీఎత్తున ఓట్ల చోరీ జరిగిందం టూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. ఈ అంశంపై ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బ్రెజిల్‌కు చెందిన ఓ మోడల్ ఫొటోను ప్రదర్శించడం చర్చనీయాంశ మైంది. ఆ మోడల్ ఫొటోతో నకిలీ ఓట్లు సృష్టిం చారంటూ రాహుల్ ఆరోపించారు. రాహుల్ గాంధీ చూపిన ఓటర్ ఐడీ కార్డులో మునేష్ అనే పేరుతో బ్రెజిలియన్ మోడల్ ఫొటో ఉంది. ఈ వివాదంపై తాజాగా మునేష్ అనే మహిళ గురు వారం మీడియాతో మాట్లాడింది. 'నా దగ్గర ఉన్న కార్డులో నా ఫొటో ఉంది. రాహుల్ గాంధీ చూపిం చిన కార్డులో లేదు. నేను ఓటు వేశాను. ఎవరి ఫొటో ఉందో నాకు తెలియదు' అని మునేష్ తెలిపింది.

## నేను అలా వైరల్ అవుతానని అనుకోలేదు

**- బ్రెజిల్ మోడల్ స్పందన**

రాహుల్ గాంధీ ప్రెస్‌మీట్ తర్వాత నుంచి ఆ మోడల్ ఎవరా అని నెటిజన్లు తెగ సెర్చ్ చేశారు. ఈ క్రమంలోనే లారిసా తన ఇన్‌స్టా పేజీలో ఈ ప్రెస్ మీట్‌పై స్పందించారు. ఓట్ల చోరీ వార్తల్లో తన పేరు రావడం చూసి చాలా షాకయ్యానని తెలిపారు. చాలామంది తనకు ఫోన్లు చేస్తున్నారని, ఇంటర్వ్యూలు అడుగుతున్నారని తెలిపారు. ఇలా వైరల్ అవుతానని అనుకోలేదని ఆమె తన ఇన్‌స్టా పేజీలో స్పందిస్తూ పోస్ట్ చేశారు.






## విహార యాత్రికులకు ఐఆర్‌సీటీసీ గుడ్‌న్యూస్

**మలేషియా, సింగపూర్‌లకు ప్రత్యేక ప్యాకేజీలు: డిసెంబరు 11 నుంచి టూర్ ప్రారంభం**

విదేశీ విహారయాత్రకు వెళ్లాలనుకునే వారికి ఐఆర్‌సీటీసీ గుడ్ న్యూస్ చెప్పింది. హైదరాబాద్ నుంచి మలేషియా, సింగపూర్ వెళ్లానుకునే పర్యాటకుల కోసం ఈ ప్యాకేజీలను ఐఆర్‌సీటీసీ తీసుకు వచ్చింది. అందుకు సంబంధించిన వివరాలు వెల్లడించింది. డిసెంబర్ 11వ తేదీ ఈ టూర్ ప్రారంభమవుతుంది. మలేషియా, సింగపూర్‌లోని పర్యాటక ప్రాంతాల్లో పర్యటించి.. తిరిగి డిసెంబర్ 17వ తేదీన హైదరాబాద్ వస్తారు. అంటే.. 5 రాత్రులు, 6 పగళ్లు ఈ టూర్ సాగుతుంది. ఈ టూర్ ప్యాకేజీ ధర రూ.1.29 లక్షల నుంచి ప్రారంభమవుతుందని పేర్కొంది. అందుకు సంబంధించిన షెడ్యూల్ విడుదల చేసింది. డిసెంబర్ 11వ తేదీ రాత్రి 11.10 గంటలకు హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో విమానం ఎక్కాల్సి ఉంటుంది. మొదటి రోజు ఉదయం 8.10 గంటలకు మలేషియా రాజధాని కౌలాలంపూర్ ఎయిర్‌పోర్ట్‌లో దిగుతారు. అనంతరం స్థానిక హోటల్‌లో దిగి.. ఆ రోజు మధ్యాహ్నం వరకు అక్కడ విశ్రాంతి తీసుకోవాలి. భోజనం అనంతరం ఇండిపెండెన్స్ స్క్వేర్, కింగ్స్ ప్యాలెస్, నేషనల్ మాన్యుమెంట్, పెట్రోనస్ ట్విన్ టవర్ తదితర పర్యాటక ప్రాంతాలను చూడవచ్చు. ఆ తర్వాత రెస్టారెంట్‌కు తిరిగి చేరుకుని.. భోజనం చేసి ఆ రాత్రి అక్కడే ఉండిపోవాలి. రెండో రోజు: ఉదయం బటు గుహలు, మధ్యాహ్నం జెంటింగ్ హైల్యాండ్స్‌కి తీసుకు వెళ్తారు. ఆ రాత్రికి తిరిగి హోటల్ చేరుకుని.. అక్కడే బస చేయాల్సి ఉంటుంది. మూడో రోజు ఉదయం పుత్రజయకు వెళ్లి.. అక్కడ చూడాల్సిన ప్రాంతాల్ని వీక్షించాలి. స్థానిక హోటల్‌లో భోజనం చేయాలి. అనంతరం రోడ్డు మార్గం ద్వారా సింగపూర్ తీసుకు వెళ్తారు. అక్కడ హోటల్‌లో రాత్రి బస చేయాల్సి ఉంటుంది. నాలుగో రోజు ఉదయం ఆర్కిడ్ గార్డెన్, మెర్లియన్ పార్క్, సింగపూర్ ఫ్లయర్ రైడ్ చూసి.. స్థానిక భారతీయుల రెస్టారెంట్‌లో భోజనం చేయాలి. అనంతరం కేబుల్ కారు ఎక్కించి సెంటోసాకి తీసుకెళ్తారు. అక్కడ మేడమ్ టూస్సాడ్స్, ఐవోఎస్, వింగ్ ఆఫ్ టైమ్ ఫస్ట్ షో చూడవచ్చు. ఆ తర్వాత తిరిగి హోటల్ చేరుకోంటారు. ఐదో రోజు ఉదయం యూనివర్సల్ స్టూడియోస్‌లో పర్యటించడం.. మధ్యాహ్నం అక్కడే భోజనం చేస్తారు. అనంతరం గార్డెన్స్ బై ది బే, డోమ్స్ చూసి తిరిగి హోటల్‌కు చేరుకోవాల్సి ఉంటుంది. ఆరో రోజు ఉదయం బర్డ్ ప్యారడైజ్‌ను సందర్శించవచ్చు. మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత స్థానిక మార్కెట్‌లో షాపింగ్ చేసుకునే వెసులుబాటు కల్పిస్తారు. రాత్రి 8 గంటలకు సింగపూర్ ఎయిర్‌పోర్ట్‌లో విమానం ఎక్కితే.. రాత్రి 9.55 గంటలకు హైదరాబాద్ చేరుకుంటారు. ఈ విహారయాత్రకు వెళ్లాలనుకొనే వారికి పాస్‌పోర్టు తప్పనిసరిగా ఉండాలి. వీసా కోసం పలు డాక్యుమెంట్లు అవసరమవుతాయి.



# శాంతి.. కాదంటే యుద్ధమే!

### శాంతి చర్చలకు ముందు పాక్ రక్షణమంత్రి వ్యాఖ్య - కప్పు టీ పాక్ కొంప ముంచిందన్న ఇస్సాక్‌ధార్



తాలిబన్లతో జరగనున్న శాంతిచర్చలు ఫలించకుంటే.. వాళ్లకు యుద్ధానికి వెళ్లడం ఒక్కటే మార్గమని పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్-అఫ్గానిస్థాన్ల మధ్య ఉద్రిక్తతలను పరిష్కరించుకునేందుకు కీలకమైన శాంతిచర్చలు గురువారం ప్రారంభం కానున్నాయి. వీటికిముందు పాక్ రక్షణమంత్రి ఈమేరకు వ్యాఖ్యానించారు. "శాంతిచర్చలు విఫలమైతే ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితి మరింత దిగజారుతుంది.

మావద్ద చాలా ఆప్షన్లున్నాయి. శత్రువులు మమ్మల్ని ఎలా టార్గెట్ చేస్తారన్న దాన్నిబట్టి.. మా ప్రతిస్పందన కూడా తీవ్రస్థాయిలో ఉంటుంది. చర్చలు ఫలించకపోతే యుద్ధం జరిగి తీరుతుంది" అని ఖవాజా హెచ్చరించారు. మిలిటెంట్లకు కాబూల్ ఆశ్రయం కల్పిస్తోందని, సీమాంతర దాడులను ప్రోత్సహిస్తోందని పాక్ మంత్రి దుయ్యబట్టారు. అయితే, ఖవాజా వ్యాఖ్యలను అఫ్గాన్ తీవ్రంగా ఖండించింది. సామాన్యులను లక్ష్యంగా చేసుకొని పాక్ డ్రోన్ దాడులకు పాల్పడుతోందని మండిపడింది.

**టీ కప్పులో తాలిబన్!**

ఇదిలావుంటే -తాలిబన్లు ఇచ్చిన కప్పు టీ తమ కొంప ముంచిందని పాక్ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి ఇస్సాక్‌ధార్ ఆవేదన వ్యక్తంచేశారు. ఐఎస్ఐ మాజీ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఫయాజ్ హమీద్ అఫ్గానిస్థాన్ పర్యటనను ఉద్దేశించి విమర్శలు చేశారు. పాకిస్థాన్-అఫ్గానిస్థాన్‌ల మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. అఫ్గానిస్థాన్లో ప్రజా ప్రభుత్వాన్ని కూలదోసి 2021లో తాలిబన్లు అధికారాన్ని హస్తగతం చేసుకున్న సంగతి తెలిసిందే. అనంతరం అదే ఏడాది అఫ్గాన్లో హమీద్ పర్యటించారు. ఆ పర్యటనకు సంబంధించిన వీడియోలో ఒక సమావేశంలో హమీద్ టీ తాగుతూ కనిపించారు. అంతా బాగానే ఉంటుందని తాలిబన్ పాలకులకు భరోసా ఇచ్చారు. ఆ కప్పు టీ తమకు ఎంతో నష్టాన్ని కలిగించిందని ఇస్సాక్‌దార్ తాజాగా వ్యాఖ్యలు చేశారు. "ఆ టీ తర్వాత మేం మా సరిహద్దులు తెరిచాం. దాంతో 35 వేల నుంచి 40 వేలమంది తాలిబన్లు చొరబడ్డారు. ఆ భేటీ తర్వాత పాక్‌లో అధికారంలోవున్న ప్రభుత్వం కరుడుగట్టిన నేరుస్థులను కూడా విడుదల చేసింది' అని విమర్శించారు. అఫ్గాన్ హమీద్ భేటీ తర్వాత మిలిటెంట్లకు తలుపులు తెరుచుకున్నాయని, తమ దేశంలోపల ఉగ్రవాదాన్ని రగిలించిందన్నారు. ఇలాంటి తప్పులు పునరావృతం కాకుండా తీసుకునే నిర్ణయాలపై నియంత్రణ కలిగిఉండాలని సూచించారు. అఫ్గాన్‌లో తాలిబన్లు అధికారంలోకి వచ్చినప్పుడు పాకిస్థాన్ స్వాగతించింది. అప్పుడు ఇమ్రాన్‌ఖాన్ ప్రధానిగా ఉన్నారు. కానీ ఇప్పుడు రెండు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. సరిహద్దులు భగ్గుమంటున్నాయి. ఈ ఘర్షణ వాతావరణానికి ముగింపు పలికేందుకు చర్చలు కొనసాగుతున్నాయి. వీటిని ఉద్దేశించి పాక్ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్ కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. "చర్చలు ఫలించకపోతే యుద్ధం జరిగి తీరుతుంది" అని ఖవాజా అన్నారు. మిలిటెంట్లకు కాబూల్ ఆశ్రయం కల్పిస్తోందని, సీమాంతర దాడులను ప్రోత్సహిస్తోందని పాక్ మంత్రి దుయ్యబట్టారు. అయితే, ఖవాజా వ్యాఖ్యలను అఫ్గాన్ తీవ్రంగా ఖండించింది. సామాన్యులను లక్ష్యంగా చేసుకొని పాక్ డ్రోన్ దాడులకు పాల్పడుతోందని మండిపడింది.

**3వ విడత శాంతి చర్చలకు శ్రీకారం**

తుర్కియేలోని ఇస్తాంబుల్ వేదికగా అఫ్గాన్-పాక్ మధ్య గురువారం నుంచీ మూడోవిడత శాంతి చర్చలు జరగనున్నాయి. దీనికి ఖతార్, తుర్కియే మధ్యవర్తిత్వం వహిస్తున్నాయి. అంతకుముందు దోహా, ఇస్తాంబుల్‌లో రెండు విడతల్లో జరిగిన చర్చల్లో ఎలాంటి ఒప్పందాలు జరగలేదు. తమ దేశాన్ని లక్ష్యంగా చేసుకుంటున్న ఉగ్రవాదులను నిరోధించాలని కాబుల్‌ను కోరగా, ఆమేరకు హామీ లభించలేదని నాడు పాక్ తెలిపింది. దీంతో పరిష్కారం కనుగొనలేకపోయామని పేర్కొంది.

అఫ్గాన్ భూభాగాన్ని ఉపయోగించుకుంటున్న తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాదులు.. పాక్ ఖైబర్ పుంఖ్వాలోని ఓరక్ జాయ్ జిల్లాలో ఇటీవల దాడులు చేశారు. ఈ దాడుల్లో లెఫ్టినెంట్ కర్నల్, మేజర్ సహా 11మంది సైనికులు మరణించారు. ఈ నేపథ్యంలోనే అఫ్గాన్ రాజధాని కాబుల్లో పేలుళ్లు చోటుచేసుకున్నాయి. ఈ పేలుళ్లకు పాకిస్థాన్ కారణమని తాలిబన్ ప్రభుత్వం ఆరోపించింది. దీనిపై పాక్‌నుంచి ఎటువంటి ప్రకటనా వెలువడలేదు. ఈ క్రమంలోనే అఫ్గాన్ సైన్యం.. పాకిస్థాన్‌పై దాడులకు దిగింది. దీంతో పాక్ ఎదురుదాడులు జరిపింది. ఈ ఘర్షణల్లో ఇరువైపులా భారీ ప్రాణనష్టం చోటుచేసుకుంది. అప్పటినుంచి ఇరుదేశాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది.

## విమాన సర్వీసుల్లో కోత

### - షట్‌డౌన్ ఎఫెక్ట్?



అమెరికాలో ప్రభుత్వ షట్‌డౌన్ కారణంగా విమాన సేవల్లో కోత విధించనుంది. ఈమేరకు ఆ దేశ రవాణా శాఖ మంత్రి సీన్ డఫీ ప్రకటన చేశారు. అది శుక్రవారంనుంచి అమల్లోకి రానుంది. దీని ప్రకారం రద్దీ అత్యధికంగా ఉన్న 40 విమానాశ్రయాల్లో 10 శాతం విమానాలను రద్దు చేయనున్నారు. పరిమిత సంఖ్యలో ఉన్న ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్స్‌పై ఒత్తిడి తగ్గించడానికే ఈ నిర్ణయం తీసుకొన్నారు. పరిస్థితి మరింత అదుపుతప్పితే అదనపు ఆంక్షలు విధిస్తామని మంత్రి డఫీ వెల్లడించారు. ఈ నిర్ణయంతో మొత్తం 1800 విమానాలపై ప్రభావం ఉండనుంది. ఇక అంతర్జాతీయ సర్వీసుల అంశంపై స్పష్టత రాలేదు. అంతరిక్ష ప్రయోగాల్లో కూడా ఎస్ఏఏ మార్పులు తెచ్చే అవకాశం ఉంది.

## 'నీ అదృష్టం.. బంగారంకాను!




యూఏఈలో ఓ ప్రవాస భారతీయుడిని అదృష్టం వరించింది. దుబాయ్‌లో బిగ్ టికెట్ ఈ డ్రాలో పావుకేజీ బంగారం గెలుచుకున్నారు. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం... కేరళకు చెందిన నితిన్ కున్నత్ రాజ్ ఉపాధి నిమిత్తం 2016 నుంచి దుబాయ్‌లో నివసిస్తున్నారు. ఆయన తన స్నేహితులతో కలిసి కొన్న టికెట్‌కు తాజాగా జాక్‌పాట్ తగిలింది. ఈ విషయాన్ని కున్నత్‌కు షో నిర్వాహకులు ఫోన్ చేసి చెప్పగా.. తొలుత ఆయన నమ్మలేదు. తర్వాత టికెట్ నంబర్ 351853తో సహా చెప్పడంతో ఆశ్చర్యపోయారు. ఈ టికెట్‌పై 250 గ్రాముల బంగారం గెలుచుకున్నారు. అది 24 క్యారెట్ల గోల్డ్‌బార్. మన దేశంలో పుత్తడి ధరల ప్రకారం దాని విలువ దాదాపు రూ.30 లక్షల వరకు ఉంటుంది. వేర్వేరు పేర్లమీద 10మంది స్నేహితులతో దీనిని కొన్నానని, వారితో ఈ మొత్తాన్ని పంచుకుంటానని కున్నత్ వెల్లడించారు. ఇలా తనకు అదృష్టం వరించడం ఇదే తొలిసారని సంతోషం వ్యక్తంచేశారు. ఇటీవల బిగ్ 'బిగ్ టికెట్ అబుధాబి 280' సిరీస్‌లో ప్రవాసుడైన శరవణన్ వెంకటాచలం రూ.60.42 కోట్లు (25 మిలియన్ల దిర్హామ్లు) గెలుచుకున్న సంగతి తెలిసిందే.

## న్యూయార్క్ ప్రజలు ఫ్లోరిడాకు పరిగెత్తాల్సిందే

### - మమ్దానీ గెలుపుపై ట్రంప్ విసుర్లు




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను సవాలు చేసి మరీ 34 ఏళ్ల భారత సంతతి యువకుడు జోహ్రాన్ మమ్దానీ న్యూయార్క్ మేయర్గా విజయం సాధించారు. దీనిపై ట్రంప్ స్పందిం చారు. విజయం అనంతరం మమ్దానీ ఇచ్చిన ప్రసంగం ఆవేశపూరితంగా ఉందని వ్యాఖ్యానించారు. ఈ కొత్త మేయర్ కమ్యూనిస్ట్ భావజాలం కలిగిన వ్యక్తి అని మరోసారి విమర్శించిన ఆయన.. న్యూయార్క్ నగరం కమ్యూనిస్ట్ క్యూబా, సోషలిస్ట్ వెనెజువెలా వలే మారుతుందని విమర్శలు గుప్పించారు. ఈ నగర ప్రజలు ఫ్లోరిడాకు పారిపోవాల్సి వస్తుందని హెచ్చరించారు. "నవంబర్ 5, 2024న ఏర్పడిన ప్రభుత్వం (అధ్యక్షుడిగా తన విజయాన్ని ఉద్దేశించి) సార్వభౌమత్వాన్ని పునరుద్ధరిం చింది. ముందురోజు రాత్రి న్యూయార్క్‌లో ఆ సార్వభౌమత్వాన్ని కొద్దిమేర కోల్పోయాం. అయితే మేం దానిని జాగ్రత్తగా చూసుకుంటాం" అని ఫ్లోరిడా రాష్ట్రంలోని మయామి నగరంలో అమెరికా బిజినెస్ ఫోరంలో ట్రంప్ మాట్లాడారు. ఇదిలాఉంటే.. మమ్దానీ విజయంలో అత్యంత కీలకమైన హామీ ఉచిత సిటీబస్సు ప్రయాణాలు, దీంతోపాటు నగరంలో అద్దెలను స్థిరీకరిస్తానని, యూనివర్సల్ చైల్డ్ స్కీమ్ అమలు, 2030నాటికి కనీస వేతనాల పెంపు, కార్పొరేట్లు, సంపన్నులపై పన్ను పెంచి చిరుజీవుల జీవన వ్యయాలను తగ్గిస్తానని ప్రచారంలో పేర్కొని ఓటర్లను ఆకర్షించిన సంగతి తెలిసిందే. వీటిని ఉద్దేశించి ట్రంప్ మాట్లాడారు. "డెమోక్రాట్లు అమెరికాకు ఏం చేయాలని అనుకుంటున్నారో మీరు చూడాలనుకుంటే. న్యూయార్క్ ఎన్నికల ఫలితాన్ని గమనించండి. అక్కడ ఆ పార్టీ కమ్యూనిస్ట్‌ను మేయర్‌గా ఎంచుకుంది. ఇక్కడి కమ్యూనిజం ప్రభావంతో పారిపోయే వారికి మయామి ఒక ఆశ్రయ స్థానంగా మారనుంది" అని వ్యాఖ్యలు చేశారు. కాగా.. అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత జరిగిన తొలి ఎన్నికల్లోనే ట్రంప్‌నకు ప్రతికూల ఫలితాలు వచ్చాయి. ఆయన పార్టీకి చెందిన అభ్యర్థులను పలు రాష్ట్రాల ప్రజలు తిరస్కరించారు.

ఇటీవల వర్జీనియా, న్యూజెర్సీల్లో నిర్వహించిన పోల్‌లోనూ దేశంలో నెలకొన్న తాజా పరిణామాలపై ప్రతి 10మందిలో ఆరుగురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్టు తేలింది. కేవలం మూడులో ఒకవంతు మాత్రమే ప్రస్తుత పాలనపై సంతృప్తిగా ఉన్నామని చెప్పారు. ఈ ఎన్నికల ఫలితాలపై 'బిగ్ బ్యూటిఫుల్' బడ్జెట్ బిల్లు సహా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల తొలగింపువంటి ట్రంప్ ప్రభుత్వ విధానాలు ప్రభావం చూపాయనే వాదన వినిపిస్తోంది.

## మిస్ యూనివర్స్ పోటీల్లో హైడ్రామా

**వాకౌట్ చేసిన అందాల భామలు**



థాయిలాండ్‌లో జరుగుతోన్న 74వ మిస్ యూనివర్స్ పోటీల్లో హైడ్రామా చోటుచేసుకుంది. ఆతిథ్య దేశానికి చెందిన ఓ అధికారికి, మెక్సికో భామకు మధ్య చోటుచేసుకున్న వాగ్వాదం బహిరంగ క్షమాపణలకు దారితీసింది. వివాదం మొత్తం ఫేస్ బుక్ లైవ్ స్ట్రీమ్ కావడంతో నెట్టింట్లో అదికాస్త వైరల్‌గా మారింది. మిస్ యూనివర్స్ పోటీల్లో భాగంగా మిస్ మెక్సికో ఫాతిమా బోష్ ఒక షూట్‌కు హాజరుకాలేదు. మిస్ యూనివర్స్ థాయిల్యాండ్ నేషనల్ డైరెక్టర్, మిస్ యూనివర్స్ ఆర్గనైజేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నవాత్ ఆమె గైర్హాజరుపై ప్రశ్నించారు. తెలివితక్కువ వ్యక్తి అనే అర్థం వచ్చేలా ఆమెను నిందించారు. దాంతో ఆమె మాట్లాడుతూ.. "మీరు మమ్మల్ని గౌరవించినట్లే మేము మిమ్మల్ని గౌరవిస్తాం. ఇక్కడ నేను నా దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్నాను. నా దేశ సంస్థతో మీకు ఏదైనా సమస్య ఉంటే అందులోకి నన్ను లాగకండి" అని తీవ్రంగా స్పందించారు. "తొలుత నా మాట విని, తర్వాత వాదించండి" అంటూ నవాత్ బదులిచ్చారు. ఈ మాటలు ఇద్దరి మధ్య వాగ్వాదానికి దారితీశాయి. దాంతో ఫాతిమాతోపాటు మరికొన్ని దేశాలకు చెందిన పోటీదారులు వేదికనుంచి వాకౌట్ చేశారు. తర్వాత ఆమె బయటకు వచ్చి తన అసహనాన్ని వెళ్లగక్కారు. ఈ వ్యవహారం ఫేస్‌బుక్ లైవ్ స్ట్రీమింగ్ అయింది. దీంతో నవాత్‌పై విమర్శలు వ్యక్తమవడంతో ఆ డైరెక్టర్ క్షమాపణలు చెప్పాల్సి వచ్చింది. దీనిపై మిస్ యూనివర్స్ ఆర్గనైజేషన్ కూడా స్పందించింది. ఈ ఘటనను ఖండిస్తూ ఓ ప్రకటన విడుదల చేసింది.

జైపూర్ వేదికగా ఆగస్టు 18న జరిగిన 'మిస్ యూనివర్స్ ఇండియా 2025' పోటీల్లో మణిక విశ్వకర్మ సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. ఆమె ఈ యూనివర్స్ పోటీల్లో పాల్గొంటున్నారు. గత ఏడాది విశ్వసుందరి కిరీటాన్ని డెన్మార్క్ చెందిన విక్టోరియా కెజార్ హెల్విగ్ గెలుపొందారు.

## నాలుగో టీ 20లో..

# ఆసీస్‌పై భారత్ ఘన విజయం

**- ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 2-1 ఆధిక్యం**

ఆస్ట్రేలియాతో జరిగిన నాలుగో టీ20లో 48 పరుగుల తేడాతో భారత్ ఘన విజయం సాధించింది. దీంతో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో 2-1 ఆధిక్యంలోకి వెళ్లింది. క్వీన్స్ ల్యాండ్ వేదికగా గురువారం జరిగిన నాలుగో టీ 20లో భారత్ నిర్దేశించిన 168 పరుగుల లక్ష్యాన్ని చేధించలేక ఆసీస్ చతికిలపడింది. 168 పరుగుల లక్ష్య చేధనలో ఆసీస్ 18.2 ఓవర్లలో 119 పరుగులకే కుప్పకూలింది. ఆస్ట్రేలియా ఓపెనర్లు మిచెల్ మార్ష్(30), మాథ్యూ షార్ట్(25) ఘనమైన ఆరంభాన్ని ఇచ్చినప్పటికీ మిడిలార్డర్ విఫలం కావడంతో ఆసీస్ ఓటమి చవిచూడాల్సి వచ్చింది.

టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 167 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఆసీస్ కు మిచెల్, మాథ్యూ రూపంలో మంచి ఆరంభం దొరికింది. అయితే ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, భారత స్పిన్నర్ అక్షర్ పటేల్ బంతితో మ్యాజిక్ చేశాడు. దీంతో మిడిలార్డర్ విఫలమైంది. అక్షర్ పటేల్ తన నాలుగు ఓవర్ల కోటాలో కేవలం 20 పరుగులు మాత్రమే ఇచ్చి రెండు కీలక వికెట్లను పడగొట్టాడు. దూకుడుగా ఆడుతున్న మాథ్యూ షార్ట్‌ను ఔట్ చేసిన అక్షర్ భారత్‌కు తొలి వికెట్‌ను అందించాడు.

టీమ్ ఇండియా బౌలర్లలో వాషింగ్టన్ సుందర్ 3, అక్షర్ పటేల్, శివమ్ దూబే చెరో 2, వరుణ్ చక్రవర్తి, అర్షదీప్ సింగ్, బుమ్రా తలో వికెట్ తీసుకున్నారు. భారత బ్యాటర్లలో శుభ్‌మన్ గిల్ 46 (39 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్) పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. కానీ అతడు 120 కంటే తక్కువ స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేశాడు. అభిషేక్ శర్మ (28: 21 బంతుల్లో, 3 ఫోర్లు 1 సిక్స్), శివమ్ దూబే (22: 18 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్), సూర్యకుమార్ యాదవ్ (20, 10 బంతుల్లో 2 సిక్స్ లు) ఫర్వాలేదనిపించారు. చివర్లో అక్షర్ (21 నాటౌట్, 11 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) మెరుపులు కురిపించాడు.మొత్తంగా ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భారత్ 2-1 తేడాతో ఆధిక్యంలో ఉంది. తొలి మ్యాచ్ వర్షం కారణంగా రద్దైన సంగతి తెలిసిందే. ఇక చివరి టీ 20 నవంబర్ 8న బ్రిస్బేన్ వేదికగా జరగనుంది. ఈ మ్యాచ్‌లో భారత్ గెలిస్తే.. టీ 20 సిరీస్ కైవసం చేసుకోవచ్చు.



## ఉత్కంఠ పోరులో న్యూజిలాండ్ గెలుపు

**రెండో టీ 20లో విండీస్‌పై 3 పరుగులతో విజయం**

*వెస్టిండీస్‌తో స్వదేశంలో ఉత్కంఠగా జరిగిన రెండో టీ 20లో న్యూజిలాండ్ 3 పరుగుల తేడాతో గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసిన కివీస్ 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 207 పరుగులు చేయగా, లక్ష్య ఛేదనలో విండీస్ చివరి వరకూ పోరాడి 8 వికెట్లు కోల్పోయి 204 పరుగులు మాత్రమే చేసింది.*

*ఐదు టీ20లు, మూడు వన్డేలు, మూడు టెస్టులు ఆడేందుకు విండీస్ జట్టు న్యూజిలాండ్‌లో పర్యటిస్తోంది. ఇందులో భాగంగా తొలుత టీ20 సిరీస్ మొదలుకాగా.. ఆక్లాండ్‌లో బుధవారం జరిగిన తొలి టీ 20లో వెస్టిండీస్ ఏడు పరుగుల తేడాతో విజయం సాధించింది. ఇరుజట్ల మధ్య గురువారం అదే వేదికపై రెండో టీ20 జరిగింది. టాస్ గెలిచిన విండీస్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. న్యూజిలాండ్ ఓపెనర్ డెవాన్ కాన్వే (16), వన్డేన్ బ్యాటర్ రచిన్ రవీంద్ర (11) మరోసారి విఫలం కాగా.. మరో ఓపెనర్ టిమ్ రాబిన్సన్ (25 బంతుల్లో 39) రాణించాడు. అయితే నాలుగో స్థానంలో వచ్చిన మార్క్ చాప్‌మన్ చెలరేగి ఆడాడు. కేవలం 28 బంతుల్లోనే ఆరు ఫోర్లు, ఏడు సిక్సర్లు కొట్టి 78 పరుగులు సాధించాడు. అతడి విధ్వంసకర ఇన్నింగ్స్‌కు తోడు.. డారిల్ మిచెల్ (14 బంతుల్లో 28 నాటౌట్) మెరుపులు మెరిపించాడు. ఆఖర్లో కెప్టెన్ మిచెల్ సాంట్నర్ 8 బంతుల్లో 18 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఫలితంగా నిర్ణీత 20 ఓవర్లలో న్యూజిలాండ్ ఐదు వికెట్ల నష్టానికి 207 పరుగులు చేసింది. విండీస్ బౌలర్లలో రోస్టన్ ఛేజ్ రెండు వికెట్లు తీయగా.. మాథ్యూ ఫోర్డ్, జేసన్ హోల్డర్, రొమారియో షెఫర్డ్ తలా ఒక వికెట్ దక్కించుకున్నారు.*

*ఇక లక్ష్య ఛేదనలో వెస్టిండీస్‌కు ఆదిలోనే షాక్ తగిలింది. ఓపెనర్ బ్రాండన్ కింగ్ (0)ను జేకబ్ డఫీ డకౌట్ చేశాడు. అయితే, మరో ఓపెనర్ అలిక్ అథనాజ్ (25 బంతుల్లో 33), వన్డేన్ బ్యాటర్, కెప్టెన్ షై హోప్ (26 బంతుల్లో 24) నిలకడగా ఆడే ప్రయత్నం చేశారు. మిడిలార్డర్లో అకీమ్ ఆగస్టె (7), జేసన్ హోల్డర్ (16) నిరాశపరచగా.. ఏడో నంబర్ ఆటగాడు రోస్టన్ ఛేజ్ (6) కూడా విఫలమయ్యాడు. ఈ దశలో రోవ్‌మన్ పావెల్ కివీస్ బౌలర్లపై విరుచుకుపడుతూ కేవలం 16 బంతుల్లోనే ఒక ఫోర్, ఆరు సిక్సర్ల సాయంతో 45 పరుగులు సాధించి జట్టును విజయానికి చేరువ చేశాడు. అతడికి తోడుగా రొమారియో షఫర్డ్ (16 బంతుల్లో 34), మాథ్యూ ఫోర్డ్ (13 బంతుల్లో 29) మెరుపు ఇన్నింగ్స్ ఆడారు. ఈ క్రమంలో కివీస్ విధించిన 208 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో.. ఆఖరి ఓవర్లో విండీస్ విజయ సమీకరణం ఆరు బంతుల్లో 16 పరుగులుగా మారింది. అయితే ఆ ఓవర్లో 12 పరుగులు మాత్రమే రావటంతో న్యూజిలాండ్ 3 పరుగుల తేడాతో విజయం సాధించి ఊపిరి పీల్చుకుంది.*

*చాప్‌మన్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఇరుజట్ల మధ్య ఆదివారం సాక్స్‌టన్ ఓవల్ వేదికగా మూడో టీ20 జరగనుంది.*

## బాలికలకు రోల్ మోడల్‌గా నిలిచారు..



తొలిసారి వన్డే ప్రపంచకప్ సాధించిన భారత మహిళా క్రికెటర్లు గురువారం రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిశారు. టీమిండియా సభ్యులు రాష్ట్రపతి భవన్‌కు వెళ్లి ముర్మును మర్యాద పూర్వకంగా కలిసి ముచ్చటించారు. ఈ సందర్భంగా ప్రపంచకప్ సరికొత్త చరిత్ర సృష్టించిన అమ్మాయిలను ద్రౌపదీ ముర్ము అభినందించారు. యువ తరానికి ముఖ్యంగా బాలికలకు రోల్ మోడల్ నిలిచారని ప్రశంసించారు. మన అమ్మాయిల జట్టు భారత మహిళా క్రికెట్‌ను భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళుతుందని విశ్వసిస్తున్నా. క్రికెట్ ప్రయాణంలో మీరు ఎన్నో కఠిన సవాళ్లను ఎదుర్కొని ఉంటారు. అవన్నీ దాటుకుని ఇప్పుడు ఈ స్థాయికి రావడం ఆనందంగా ఉంది. మీరు సాధించిన ఈ విజయంతో కోట్లాది మంది భారతీయులు వేడుక చేసుకున్నారు. ఈ జట్టు భారత వైవిధ్యతలను ప్రతిబింబిస్తోంది. విభిన్న ప్రాంతాలు.. భిన్న పరిస్థితులు.. విభిన్న సామాజిక నేపథ్యాలు ఉన్న వారంతా ఒక జట్టుగా సమిష్టిగా ఆడి విజయం సాధించారు. రాబోయే తరాలకు మీరంతా స్ఫూర్తిదాయకంగా నిలిచారని రాష్ట్రపతి ప్రశంసించారు. ఈ సందర్భంగా జట్టు సభ్యులంతా సంతకాలు చేసిన జెర్సీని రాష్ట్రపతికి కెప్టెన్ హర్మన్ ప్రీత్ బహూకరించింది.

భారత మహిళల క్రికెట్ జట్టు సభ్యులు, ప్రధాన కోచ్ అమోల్ మజుందార్ బుధవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కలిసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా వారిని ప్రధాని అభినందించారు. టోర్నీలో మూడు మ్యాచ్‌ల్లో ఓడిపోయిన తర్వాత భారత జట్టు పుంజుకున్న తీరును ఆయన మెచ్చుకున్నారు. ఫిట్ ఇండియా సందేశాన్ని జనాల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ప్రధాని క్రికెటర్లను కోరారు. ఊబకాయ సమస్య పెరిగిపోతుండడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలలకు వెళ్లి క్రీడలను ఎంచుకునేలా యువతకు ప్రోత్సాహాన్నివ్వాలని మోదీ సూచించారు.

**జురెల్ అజేయ సెంచరీ**

## భారత్-ఏ 255 ఆలౌట్

**దక్షిణాఫ్రికా-ఏతో రెండో అనధికార టెస్ట్**



దక్షిణాఫ్రికా-ఏ తో జరుగుతున్న రెండో అనధికార టెస్ట్‌లో తొలి రోజు గురువారం ఆట ముగిసే సరికి భారత్-ఏ జట్టు 77.1 ఓవర్లలో 255 పరుగులకు ఆలవుట్ అయింది. టీమిండియా వికెట్ కీపర్ బ్యాటర్ ధ్రువ్ జురెల్ రెడ్ బాల్ క్రికెట్లో సూపర్ ఫామ్‌ను కొనసాగించాడు. ఈ మ్యాచ్‌లో అజేయ సెంచరీ (132 నాటౌట్)తో మెరిశాడు. 145 బంతుల్లో తన నాలుగవ ఫస్ట్ క్లాస్ సెంచరీని అందుకున్నాడు. 59 పరుగులకు 4 వికెట్లు కోల్పోయిన భారత ఇన్నింగ్స్‌ను జురెల్ తన విరోచిత శతకంతో ఆదుకున్నాడు. తొలుత పంత్ కలిసి స్కోరు బోర్డును ముందుకు నడిపించిన జురెల్.. ఆ తర్వాత లోయర్డర్ బ్యాటర్ కుల్‌దీప్ యాదవ్‌తో కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. కెప్టెన్ రిషబ్ పంత్ నిరాశపర్చాడు. అతడు కేవలం 24 పరుగులు మాత్రమే చేశాడు. సౌతాఫ్రికా బౌలర్లలో వాన్ వురెన్ నాలుగు వికెట్లు పడగొట్టగా.. సుబ్రాయెన్, మోరేకి చెరో రెండు వికెట్లు సాధించారు.

కాగా సౌతాఫ్రికాతో రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌కు ఎంపిక చేసిన భారత జట్టులో ధ్రువ్ జురెల్ ఉన్నాడు. అయితే రెగ్యులర్ వికెట్ కీపర్ రిషబ్ పంత్ తిరిగి రావడంతో జురెల్ బెంచికే పరిమితం కానున్నాడు. గత నెలలో వెస్టిండీస్‌తో రిగిన టెస్టు సిరీస్‌లో జురెల్ సూపర్ సెంచరీతో ఆకట్టుకున్నాడు.

## ధావన్, రైనా ఆస్తులు సీజ్

**- ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ ప్రమోషన్ కేసు**



ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ ప్రమోషన్‌కు సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ క్రికెటర్లు సురేష్ రైనా, శిఖర్ ధావన్‌కు చెందిన రూ.11.14 కోట్ల విలువైన ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అటాచ్ చేసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ వ్యవహారానికి సంబంధించి మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఉతప్ప వంటి క్రికెటర్లతోపాటు నటీనటులు సోనూ సూద్, ఊర్వశీ రౌతేలా, మిమి చక్రవర్తి (తృణమూల్ కాంగ్రెస్ మాజీ ఎంపీ), అంకుశ్ హజ్రా (బెంగాలీ నటుడు)ను ఈడీ గతంలోనే ప్రశ్నించిన విషయం తెలిసిందే.

ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌నకు సంబంధించి మనీలాండరింగ్ కేసును దర్యాప్తు చేస్తోన్న ఈడీ.. సురేష్ రైనా, శిఖర్ ధావన్ అన్ని విషయాలు తెలిసే 1ఎక్స్‌బెట్, దాని అనుబంధ సంస్థల ప్రమోషన్ కోసం విదేశీ సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నారని గుర్తించింది. ఈ నేపథ్యంలోనే శిఖర్ ధావన్‌కు చెందిన రూ.4.5కోట్ల స్థిరాస్తిని, రైనాకు చెందిన రూ.6.64 కోట్ల విలువైన మ్యూచువల్ ఫండ్లను సీజ్ చేసేందుకు మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

చైతన్య రథం
# సినిమా
శుక్రవారం 7 నవంబర్ 2025


## 'సంతాన ప్రాప్తిరస్తు'



నేటితరం ఎదుర్కొంటున్న సంతాన లేమి సమస్య ఇతివృత్తంగా దర్శకుడు సంజీవ్‌రెడ్డి తెరకెక్కించిన చిత్రం 'సంతాన ప్రాప్తిరస్తు'. విక్రాంత్, చాందిని చౌదరి జంటగా నటించారు. తరుణ్ భాస్కర్, వెన్నెల కిశోర్, అభినవ్ గోమఠం తదితరులు కీలక పాత్రలు పోషించారు. సినిమా ఈనెల 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రమోషన్స్‌లో భాగంగా ట్రైలర్‌ను గురువారం విడుదల చేశారు. ఓవైపు నవ్వులు పూయిస్తూనే మరోవైపు హృదయాన్ని బరువెక్కించేలా ఉంది.

## ఫంకీ.. రిలీజ్ డేటొచ్చింది!

విశ్వక్సేన్ హీరోగా దర్శకుడు అనుదీప్ కేవీ 'ఫంకీ' సినిమా తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. కయాదు లోహార్ హీరోయిన్. ఈ సినిమా విడుదల తేదీ గురువారం ఖరారైంది. వచ్చే ఏడాది ఏప్రిల్ 3న మూవీని బాక్సాఫీసు ముందుకు తీసుకు రానున్నట్టు చిత్ర బృందం ప్రకటిస్తూ.. ఈమేరకు కొత్త పోస్టర్‌ను రిలీజ్ చేసింది.




## ఇక 'తాండవం' మొదలైనట్టే..


నందమూరి బాలకృష్ణ హీరోగా సంయుక్త అలాగే బజరంగీ భాయిజాన్ ఫేమ్ హర్షాలీ మల్హోత్రా ప్రధాన



పాత్రల్లో దర్శకుడు బోయపాటి శ్రీను తెరకెక్కిస్తున్న సినిమా అఖండ 2 తాండవం. మంచి అంచనాలున్న సినిమానుంచి మేకర్స్ ఎట్టకేలకు అప్డేట్స్ అందించడం స్టార్ట్ చేసారు. నిన్ననే సినిమా తాలూకా ఫస్ట్ సింగిల్ ప్రోమోని నవంబర్ 7న విడుదల చేస్తున్నట్టు కన్ఫర్మ్ చేసారు. అయితే ఫుల్ సాంగ్‌పై సంగీత దర్శకుడు థమన్ లీక్ అందించాడు. ఫుల్ సాంగ్ నవంబర్ 9న వస్తున్నట్టు తెలిపాడు. సో అఖండ మాస్‌సాంగ్ ఆరోజున ట్రీట్ ఇస్తుందని అనుకోవచ్చు. ఇక సినిమాకు 14 రీల్ ప్లస్ వారు నిర్మాణం వహించగా పాన్ ఇండియా లెవెల్లో సినిమా డిసెంబర్ 5న గ్రాండ్‌గా రిలీజ్‌కి రాబోతుంది.

## అదిరిపోయిన.. కాంత

మోలీవుడ్ విలక్షణ నటుడు దుల్కర్ సల్మాన్ ఎలాంటి పెర్ఫామరో తెలుగు ఆడియెన్స్‌కి ప్రత్యేకంగా చెప్పాల్సి పనిలేదు. తను హీరోగా తనతోపాటుగా మరింతమంది విలక్షణ నటుల సమాహారంగా వస్తున్న అవైటెడ్ సినిమానే 'కాంత'. దర్శకుడు సెల్వమణి సెల్వ రాజ్ తెరకెక్కించిన బై లింగువల్ సినిమా ఇటీవల వచ్చిన ప్రమోషనల్ కంటెంట్‌తో సాలిడ్ రెస్పాన్స్ అందుకుంది. ఇక అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్న అవైటెడ్ ట్రైలర్ ఇప్పుడొచ్చింది. ట్రైలర్ సాలిడ్‌గా ఉందనే చెప్పాలి. దుల్కర్ సల్మాన్, సముద్రకని తండ్రీ కొడుకులుగా కనిపించనున్నారని ఇది వరకే బయటికొచ్చింది. అయితే వీరి నడుమ వెండితెర వెనుక జరిగిన తెలియని సమయం తాలూకా పరిస్థితులని దర్శకుడు అత్యంత సహజంగా ప్రెజెంట్ చేయడం అనేది ఆకట్టుకునే అంశం. ఇద్దరి నడుమ సాలిడ్ డ్రామా.. ఆడియెన్స్‌ని కట్టిపడేసేలా కనిపిస్తుంది. నటి భాగ్యశ్రీకి కూడా మంచి రోల్ పడినట్టు ట్రైలర్‌లో చూస్తే అర్థమవు తుంది. ఇక వీరితోపాటుగా సర్ప్రైజింగ్ ప్యాక్ రానా దగ్గుబాటి. రానా ఎటు వంటి పోటెన్షియల్ ఉన్న నటుడో తెలిసిందే.అలా మరో సీరియస్ రోల్ లో.. డైనమిక్ పోలీస్ ఆఫీసర్‌గా కని పిస్తున్నాడు.ట్రైలర్‌లో నిర్మాణ విలువలు, కెమెరా వర్క్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌లు మరింత కథనంలో పరిస్థితిని ఎలివేట్ చేస్తున్నాయి. దుల్కర్‌నుంచి మహానటి తర్వాత తన వెర్షన్‌లో ఒక ఫుల్ ఫ్లెడ్జ్ సినిమా పడితే ఎలా ఉంటుందో పలు వేరియేషన్స్‌తో ఇది కనిపి స్తుంది. సో, నవంబర్ 14న ట్రీట్ ఖాయమని ఫిక్సైపోవచ్చు.




## ఆ స్టార్‌తో కనగరాజ్?



హిట్ ఫ్లాప్‌తో సంబంధం లేకుండా తననుంచి ఓ సినిమా అంటే మంచి హైప్ ఇవ్వగలిగే దర్శకుల్లో లోకేష్ కనగరాజ్ ఒకరు. ఇటీవల వచ్చిన కూలీ అంచనాలు అందుకోకపోయినప్పటికీ.. మంచి వసూళ్లు సాధించిన సినిమాగానే నిలిచింది. ఇక ఈ సినిమా తర్వాత తన ప్రాజెక్ట్‌పట్ల మరింత క్రేజీ రూమర్స్ వినిపోయించాయి. ఇలా ఖైదీ 2 ఇమ్మీడియేట్‌గా ఉంటుందని తెలిసింది. కానీ లేటెస్ట్‌గా మరో క్రేజీ బజ్ వినిపిస్తోంది. లోకేష్ కనగరాజ్ లైన్‌లో స్టార్ హీరో అజిత్ కుమార్ ఉన్నట్టు ఇపుడు కోలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. అజిత్‌తో సినిమా కోసం అభిమానులు ఎంతోకాలంగా ఎదురు చూస్తున్నారు. మరి ఈ టాక్ నిజమైతే.. కోలీవుడ్‌లో మరో భారీ గ్రాసర్ పడే ఛాన్స్ ఉందని చెప్పొచ్చు.

## ఖాసించాచా.. కన్నుమూత



కేజీఎఫ్ నటుడు హరీశ్‌రాయ్ కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా థైరాయిడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆయన నేడు తుదిశ్వాస విడిచారు. ఎన్నో సినిమాల్లో తన నటనతో హరీశ్ గుర్తింపు తెచ్చుకున్నారు. 1995లో వచ్చిన 'ఓం' సినిమాలో డాన్ రాయ్, 'కేజీఎఫ్'లో ఖాసించాచా అందరికీ గుర్తుండిపోయే పాత్రలు చేశారు. మూడేళ్ల క్రితం హరీశ్ తన అనారోగ్యం గురించి ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. సాయం చేయాలని కోరగా.. కొందరు హీరోలు ఆయనకు ఆర్థికసాయం చేశారు. "పరిస్థితులు కొన్నిసార్లు మాత్రమే మనకు అనుకూలంగా ఉంటాయి. విధినుంచి ఎవరూ తప్పించుకోలేరు. నేను క్యాన్సర్‌తో బాధ పడుతున్నా. 'కేజీఎఫ్'లో నేను గడ్డంతో కనిపించడానికి ఒక కారణం ఉంది. క్యాన్సర్ కారణంగా నా గొంతు వాచిపోయింది. అది కనపడకుండా ఉండేందుకు గడ్డం పెంచాను" అని గతంలో హరీశ్ తన పరిస్థితిని వివరించారు.


## చూడండి.. రెండూ హిట్టే..!

బాక్సాఫీస్ వార్ అనేది మీడియా సృష్టించిన పదమని తన అభిప్రాయంగా చెబుతున్నాడు అడవి శేష్. ఆయన ప్రధాన పాత్రలో నటించిన 'డెకాయిట్' మార్చి 19న ప్రేక్షకుల ముందుకురానుంది. ఇదే తేదీన యశ్ నటిస్తోన్న 'టాక్సిక్' కూడా విడుదల కానుంది. దీంతో రెండు సినిమాల మధ్య బాక్సాఫీస్ వార్ తప్పదని కామెంట్స్ వినిపిస్తున్నాయి. తాజాగా దీనిపై అడివిశేష్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. "టాక్సిక్ సినిమాకు మేం భయపడడం లేదు. నేను ఎప్పుడూ సైలెంట్‌గా వచ్చి హిట్‌ను సొంతం చేసుకుంటాను. ప్రేక్షకులు కనీసం ఊహించనిచోట వాళ్లను ఆశ్చర్యపరచడం నా అలవాటు. ఇక ఒకేసారి రెండు సినిమాలు విడుదలై హిట్లు సొంతం చేసుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. 2018లో యశ్ నటించిన 'కేజీఎఫ్' షారుక్ 'జీరో' ఒకేసారి విడుదలయ్యాయి. రెండూ ఆదరణ సొంతం చేసుకున్నాయి. ఇప్పుడు కూడా అంతే మా రెండు చిత్రాలు హిట్ అవుతాయని నాకు నమ్మకం ఉంది" అన్నారు. "రెండు సినిమాలు ఒకేరోజు ప్రేక్షకుల ముందుకువస్తే వాటిలో ఒకటి ఫ్లాప్ అవుతుందనేది పూర్తిగా అసత్యం. ప్రేక్షకులే విజేతను నిర్ణయిస్తారు. 'లగాన్', 'గదర్: ఏక్ ప్రేమ్ కథ' ఒకేసారి వచ్చి రెండూ బ్లాక్‌బస్టర్ విజయాలను సొంతం చేసుకున్నాయి. బాక్సాఫీస్ వార్ అనేది మీడియా సృష్టించిన ఒక పదమంతే. దాన్ని ప్రేక్షకులు పట్టించుకోరు. కథ బాగుంటే అది ఆడియన్స్‌ను థియేటర్లకు రప్పిస్తుంది. ఆ వారాంతంలో ఏదైనా పండగ వస్తే అప్పుడు మరింత సందడి నెలకొంటుంది" అని అడివి శేష్ చెప్పారు.



## నేనే ట్రైనర్‌గా.. 'రౌడీ'జిమ్

తన సోలో చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్' రిలీజ్ కోసం రష్మిక ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నవంబర్ 7న సినిమా విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా రష్మిక తాజాగా 'జయమ్ము నిశ్చయమ్మురా' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇప్పటికే పలువురు సినీ తారలు షోకు వచ్చి పలు ఆసక్తికర విషయాలను పంచుకోగా, ఇప్పుడు రష్మిక అతిథిగా వచ్చి సందడి చేశారు. ఈ ఎపిసోడ్‌కు సంబంధించిన ప్రోమో తాజాగా విడుదలైంది. అందులో జగపతి బాబు అడిగిన ప్రశ్నలకు రష్మిక సరదా సమాధానాలిచ్చారు. మీ అల్లరి పనులు



కొన్ని చెప్పాలని జగపతిబాబు అడిగినపుడు.. 'వద్దు సర్. ఇప్పుడు నేను చెబితే వాళ్లు తర్వాత ఇష్టమొచ్చింది రాస్తారు' అని సమాధానమిచ్చారు. తనను కలవాలంటే ఎప్పుడైనా జిమ్ముకు రావాలన్నారు. 'రౌడీ' జిమ్ అని ఒకటి ప్రారంభిస్తానని.. తానే అందరికీ ట్రైనర్‌గా ఉంటానని చెప్పారు. ఇక క్రష్ గురించి అడగ్గా.. మీ ఖాళీలను మీరే పూర్తి చేసుకోవాలని నవ్వుతూ చెప్పారు. ఆడియన్స్‌వైపు చూస్తూ.. 'మీలో ఎవరైనా విజయ్ అనే పేరున్న వాళ్లున్నారా?' అంటూ ఆట పట్టించారు. జీ5, జీ తెలుగులో శుక్ర, ఆదివారాల్లో ఈ షో ప్రసారం కానుంది.